


గౌతమబుద్ధ రోడ్డులో సర్వే చేస్తున్న సిబ్బంది



మంగళగిరిలో.. భారీ ఫ్లైఓవర్

- నగరంలో రూ.200 కోట్ల రోడ్డు ప్రాజెక్టు
- ఈ-15 రోడ్డుగా నిడమర్రు రోడ్డు అభివృద్ధి
- గౌతమబుద్ధ రోడ్డుపై 1.25 కిమీల ఫ్లైఓవర్

(మంగళగిరి, ఆంధ్రజ్యోతి)

అభివృద్ధిలో పరుగులు తీస్తోన్న మంగళగిరిలో రహదారులపై మంత్రి లోకేశ్ దృష్టి సారించారు. అమరావతికి సమీపం లోని మంగళగిరిలో భవిష్యత్‌లో ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతుందనే అంచనాలతో ఇప్పటి నుంచే రోడ్ల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. దాదాపు రూ.200 కోట్లతో గౌతమబుద్ధ రోడ్డు, నిడమర్రు రోడ్డు మార్గాలను అభివృద్ధి చేసేలా ప్రాజెక్టును చేపట్టారు. ఇప్పటికే మంగళగిరి-నిడమర్రు రోడ్డుమార్గంలో మంగళగిరి-గుంటూరు రైల్వే లెవల్ క్రాసింగ్ గేటు వద్ద రూ.129.18 కోట్లతో ఆర్వోబీని నిర్మించేందుకు రైల్వేశాఖ ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. రైల్వేలైనుపై శ్లాబు వేసి వదిలేయకుండా అటుఇటూ అప్రోచ్‌లతో నాలుగులైన్ల భారీ వంతెనను సొంతఖర్చులతో నిర్మించే విధంగా రైల్వేశాఖ తీపి సమాచారాన్ని అందించింది. ఈ వంతెన నిర్మాణానికి రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్‌ను మంత్రి లోకేశ్ మెప్పించి ఒప్పించడంలో సఫలీకృతులయ్యారు. గౌతమబుద్ధ రోడ్డుపై 1.250 కిలోమీటర్ల పొడవునా కొత్త ఫ్లైఓవర్‌ను నిర్మించనున్నారు. అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఈ మేరకు ఇప్పటికే టెండర్లను సైతం ఖరారు చేసింది.

అభివృద్ధి ఇలా..

నిడమర్రు రోడ్డులో ఆర్వోబీ అనుసంధానం చేస్తూ అమరావతిలోని ఈ-15 రోడ్డును మంగళగిరిలోకి పొడిగించాలని నిర్ణయించారు. పశ్చిమ బైపాస్ నుంచి పాత బస్టాండ్ సెంటర్ వరకు వచ్చే ఈ-15 రహదారిని టీబెండ్ మాదిరి గౌతమబుద్ధ రోడ్డుతో అనుసంధానం చేస్తారు. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ఇటు విజయవాడ వైపుకు 650 మీటర్లు, అటు గుంటూరు వైపునకు 600 మీటర్ల వరకు ఓ భారీ ఫ్లైఓవర్‌ను నిర్మించేలా ప్రణాళికను రూపొందించారు. ఫ్లైఓవర్‌కు ప్రస్తుత పాత బస్టాండ్ సెంటరులో అండర్‌పాస్‌తో పాటు ఇరువైపులా సర్వీసురోడ్లు ఉంటాయి. ఈ- 15 రోడ్డును పాత బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగించేలా రూపొందించిన ప్రాజెక్టును (రూ.70 కోట్లు) మేఘా ఇంజనీరింగ్ కంపెనీ దక్కించుకుంది. ఈ రోడ్డులో సుమారు 30 ఎకరాల భూమి అవసరం కాగా అందులో 23.5 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉంది. ఐదెకరాలను 112 మంది భూయజమానుల నుంచి సేకరించాలి. టీడీఆర్ బాండ్లను ఇచ్చేందుకు ప్రభుత్వం సంబంధిత యజమానులతో సంప్రదింపులు జరిపింది.

సీఎం చంద్రబాబుకు కు కృతజ్ఞతలు



ఏడుకొండలు, ఆటో డ్రైవర్, నరసరావుపేట

ఆటో మిత్ర పథకం ప్రకటించిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంతో.. రోజు వారి ఆటోల్లో ప్రయాణించే వారి సంఖ్య 20 నుంచి 30 శాతం తగ్గింది. అంతకు ముందు రోజు రూ.700 నుంచి రూ.1000 బాడిగ తోలేవాళ్లం. ఇప్పుడు రూ.500 నుంచి రూ.700కు ఆదాయం తగ్గింది.

ఆటో మిత్ర అదుకుంటుంది..



- చౌడయ్య, డ్రైవర్, రూపెనగుంట్ల

మహిళలకు ఉచిత ప్రయాణం తో కొంతమేర ఆదాయం కోల్పోయాం. దసరా నుంచి ఆటో మిత్ర ద్వారా ఏడాదికి రూ.15 వేలు చెల్లిస్తే.. ఆర్థికంగా మేలు చేసినట్లే. ఆటో డ్రైవర్లకు చేయూత నందిస్తున్న ప్రభుత్వానికి ధన్యవాదాలు.



ఆటో వాలా ఆనంద హేల

- దసరా నుంచి అమలుకు కసరత్తు

స్త్రీశక్తి పథకం సూపర్ హిట్ అయింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేసే మహిళల సంఖ్య భారీగా పెరిగింది. ఇదే సమయంలో ఎంతో కొంత ఆటోల నిర్వాహకులు నష్టపోతున్నారు. మహిళల కు ఉచిత ప్రయాణం కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం.. ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయూత అందించేందుకు ఆటో మిత్ర పథకం అమలు చేయబోతోంది. ఆటో వాలకు ఏడాదికి రూ.15 వేలు చెల్లిస్తామని ప్రభుత్వం వెల్లడించింది. దసరా నుంచి పథకం అమలు అవుతుందని సీఎం చంద్రబాబు అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభలో చేసిన ప్రకటనతో ఆటో వాలాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.10 వేలు అరకొరగా చెల్లించింది. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో దాదాపు 28 వేలు ఆటోలు ఉంటాయని రవాణా శాఖ అంచనా. వేలాది మంది ఆటో డ్రైవర్లకు సుమారు రూ.42 కోట్ల లబ్ధి చేకూరనుంది.

'ఆటో మిత్ర'తో ఆటో డ్రైవర్లకు చేయూత

- ఏటా రూ.15,000 ఇస్తామంటూ ప్రభుత్వం వెల్లడి
- 28 వేల మందికిపైగా.. రూ.42 కోట్ల లబ్ధి

(గుంటూరు, ఆంధ్రజ్యోతి)

ఆటో మిత్ర పథకం అమలుకు జిల్లాలో రవాణా శాఖ కసరత్తు ప్రారంభించింది. గతంలో ఆటో, మాక్సీ మ్యాజిక్ క్యాబ్‌లకు వాహన మిత్ర పథకం అమలు చేశారు. ఈ సారి అచ్చంగా ఆటోలు నడిపే వారికేనా లేక క్యాబ్‌లకు కూడా ఈ పథకం అమలు చేస్తారా అనే అంశం ప్రభుత్వ మార్గదర్శకాల్లో తేలనుంది. కొన్ని పట్టణాల్లో ఆర్టీసీ సిటీ సర్వీసులు లేవు. దీని వల్ల పట్టణాల్లో ఆటో వాలలకు నష్టం నామ మాత్రమే. అయితే గ్రామాల నుంచి మహిళలు ఆటో ల్లోనే ప్రయాణించే వారు. ఉచిత ప్రయాణంతో వీరందరూ ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. దీంతో గ్రామీణ ఆటో డ్రైవర్లు నష్టపోతున్నట్లు చెబుతున్నారు.

ఆటో డ్రైవర్లకే ఆర్థిక సాయం ఇవ్వండి..

హరిత పన్ను తగ్గింపుతో.. ప్రభుత్వం ఆటో వాలలకు ఆర్థిక భారం తగ్గించిన విషయం తెలిసిందే. మేలో హరిత పన్ను విధానం అమలు చేసిన ప్రభుత్వం.. దసరాకు ఆటో మిత్ర పథకం అమలు చేస్తూ ఆటో వాలాలకు డబుల్ ధమాకా అందిస్తోంది. అయితే రోజూ ఆటో నడిపే



డ్రైవర్లకు పథకం వర్తింపజేయాలని డ్రైవర్లు కోరుతున్నారు. రోజు వారీ అద్దెకు ఆటోలు నడుపుతుంటామని అయితే ఆటో ఓనర్లకు కాకుండా డ్రైవర్లకు ఆటో మిత్ర అమలు చేయాలంటున్నారు. ఆటో మిత్ర పథకం ప్రకటనపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు.



తమీమ్ అన్సారియా
కలెక్టర్, గుంటూరు జిల్లా



కృతికా శుక్లా
కలెక్టర్, పల్నాడు జిల్లా



డాక్టర్ వి. వినోద్‌కుమార్
కలెక్టర్, బాపట్ల జిల్లా

మూడు జిల్లాలకు
నూతన.. కలెక్టర్లు

- నాగలక్ష్మి స్థానంలో తమీమ్ అన్సారియా
- వెంకటమురళిని మార్చి వినోద్‌కుమార్‌కు పోస్టింగ్
- అరుణ్‌బాబును బదిలీ చేసి కృతికా శుక్లా నియామకం
- మానవీయ కోణంలో పనిచేయాలని సీఎం దిశానిర్దేశం
- ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆశలు నెరవేర్చాలన్న చంద్రబాబు

గుంటూరు, బాపట్ల, పల్నాడు కలెక్టర్ల బదిలీ

గుంటూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల కలెక్టర్లు ఒకే సారి బదిలీ అయ్యారు. సుదీర్ఘ కసరత్తు అనంతరం గురువారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చీఫ్ సెక్రటరి విజయానంద్ కలెక్టర్ల బదిలీలకి సంబంధించి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రకారం గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్థానంలో తమీమ్ అన్సారియా నియమితులయ్యారు. బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకటమురళిని మార్చి డాక్టర్ వినోద్‌కుమార్‌కు పోస్టింగ్ ఇచ్చారు. పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును బదిలీ చేసి కృతికశుక్లా నియమించారు. నాగలక్ష్మి, వెంకటమురళి, అరుణ్‌బాబులకు ప్రభుత్వం పోస్టింగ్ చేయలేదు. నూతన కలెక్టర్లు త్వరలో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉన్నట్లు కలెక్టరేట్ వర్గాల సమాచారం. కాగా నూతన కలెక్టర్ల పోస్టింగ్ అనంతరం సీఎం చంద్రబాబు తన క్యాంపు కార్యాలయంలో గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో (మిగతా 8వ పేజీలో)

- మూడు జిల్లాల్లో 112 బార్లకు 15 దరఖాస్తులు
- 14 వరకే అవకాశం.. శని, ఆదివారాలు బ్యాంకులకు సెలవు
- అధికారులు వేడుకుంటున్నా ముందుకురాని మద్యం వ్యాపారులు
- ఎక్సైజ్ అధికారుల గుండెల్లో రైళ్లు.. అన్ని మార్గాల్లో ప్రయత్నాలు



బార్ల దరఖాస్తులకు స్పందన అంతంతే

గడువు.. మూడు రోజులే

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 11: గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మద్యం బార్ల నిర్వహణకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. తొలివిడతలో రెండు సార్లు అవకాశం ఇవ్వగా దరఖాస్తులు స్పందన కానరాలేదు. దీంతో రెండో విడతలో ఈ నెల 3న గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో 112 బార్లకు రీ నోటిఫికేషన్ ఇచ్చింది. వీటికి ఆదివారం వరకు గడువు ఇచ్చింది. రీనోటిఫికేషన్ గడువు ఇక మూడు రోజులు మాత్రమే ఉంది. ఇందులో శనివారం, ఆదివారం బ్యాంకులకు సెలవు. అయితే ఇంతవరకు దరఖాస్తులు వేసేందుకు వ్యాపారులు ముందుకు రాలేదు. బాపట్ల జిల్లాలో 15 బార్లకు రీ నోటిఫికేషన్ ఇవ్వగా గురువారానికి కేవలం ఐదు దరఖాస్తులే వచ్చినట్లు సమాచారం. కేవలం మూడు రోజులు మాత్రమే మలివిడత నోటిఫికేషన్‌లో గడువు మిగిలి ఉన్నా వ్యాపారులు దరఖాస్తు చేసేందుకు ఆసక్తి చూపకపోవడంపై అధికారులు ఆందోళన చెందుతున్నారు. గుంటూరు జిల్లాలో 67 బార్లకు నోటిఫికేషన్ ఇవ్వగా ఎనిమిది, పల్నాడు (మిగతా 8వ పేజీలో)

మా ఇష్టం.. మేమింతే

- ఇష్టారాజ్యంగా సచివాలయ ఉద్యోగుల తీరు
- ఎప్పుడు వస్తారో తెలియదు.. ఫోన్ చేస్తే స్పందించరు

గుంటూరు(విద్య) సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లా.. మండల స్థాయి అధికారుల దర్శనం దొరుకుతుంది.. ఒకవేళ కార్యాలయ వేళకు రాకుంటే ఎప్పుడు అందుబాటులో ఉంటారో తెలుసుకోవచ్చు.. లేదంటే ఫోన్‌లో అయినా స్పందిస్తారు. కానీ కొన్ని సచివాలయాల్లో ఉద్యోగులు కనిపించరు.. విసిగివేసారి ఫోన్ చేసినా స్పందించరు. ఇదీ జిల్లాలోని పలు సచివాలయాల్లోని ఉద్యోగుల తీరు. కార్యాలయాలకు ఉద్యోగులు ఎప్పుడు వస్తారో ఎవరికీ తెలియదంటే ఆశ్చర్యం కాదు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఫైవ్ స్టెప్ వెరిఫికేషన్.. కొత్త రేషన్ కార్డులకు బయోమెట్రిక్, స్మార్ట్ కార్డులు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం విద్యార్థులు, ప్రజలు నిత్యం సచివాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా ఉద్యోగులు దొరకడంలేదు. కనీస సమాచారం కూడా ఇవ్వడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గంటల తరబడి నిరీక్షించినా ఉద్యోగుల దర్శనం కావడంలేదని వాపోతున్నారు. ఆలస్యంగా వచ్చినా సరైన సమాధానాలు ఇవ్వడంలేదని ఆరోపిస్తున్నారు. నగర పరిధిలోని 25వ డివిజన్ 78, 79 సచివాలయాల్లో సేవలు పొందాలంటే ప్రజలకు చుక్కలు కనిపిస్తున్నా యి. గురువారం ఉదయం 11 గంటల సమయం ఒకే ఒక ఉద్యోగిని వచ్చి సంతకం పెడుతూ కనిపించారు. మిగిలిన వారి గురించి అడిగితే తెలియదంటూ ఆమె సమాధానం చెప్పారు. వివిధ పనుల కోసం సచివాలయాలకు వెళ్తే అక్కడ ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. ఏదైనా అడిగితే గోడపై ఉద్యోగుల నెంబర్లు ఉన్నాయి.. ఫోన్ చేయండి అని సిబ్బంది వెటకారంగా సమాధానం చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారు.



ఖాళీగా ఉన్న ఉద్యోగుల కుర్చీల వద్ద సందర్శకుల ఎదురు చూపులు




ఉదయం 11 గంటలకు సమయంలో రిజిష్టర్‌లో సంతకం చేస్తున్న ఉద్యోగిని

కైలాసగిరికి.. గుండు

గిరి ప్రదక్షిణ మార్గమంటూ మాయ

- గ్రావెల్ తవ్వకాలపై ప్రశ్నిస్తే బెదిరింపులు
- కన్నెత్తి చూడని మైనింగ్, రెవెన్యూ అధికారులు



కైలాసగిరి కొండ భాగంలో ఎక్సకవేటర్‌తో గ్రావెల్ తవ్వకాలు

మేడికొండూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పేరేచర్ల సమీపంలోని కైలాసగిరి కొండ ప్రాంతంలోని గ్రావెల్‌కు డిమాండ్ అధికం. ఇదే అవకాశంగా అక్రమార్కులు తరచూ కొండ మార్గంలో గ్రావెల్ తవ్వుకుని సొమ్ము చేసుకుంటున్నారు. జడ్పీ ఆధీనంలోని కైలాసగిరి కొండ అక్రమ తవ్వకాలతో ఇప్పటికే గుండుగా మారింది. కైలాసగిరి కొండపై గంగా పార్వతి సమేత కైలాసనాధేశ్వరస్వామి ఆలయాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో నిత్యం సందర్శిస్తారు. అయినా అక్రమార్కులు యధేచ్ఛగా గ్రావెల్‌ను తవ్వేస్తున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే కైలాసగిరి రూపురేఖలు మారిపోయే ప్రమాదం ఉందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. స్థానికుల ఫిర్యాదుతో కొంత కాలం అక్రమార్కులు తవ్వకాలను ఆపేశారు. అయితే 15 రోజులుగా కొండ వెనుక భాగంలో గ్రావెల్ తవ్వకాలు చేపట్టారు. గిరిప్రదక్షిణకు రహదారి నిర్మిస్తున్నామంటూ కొందరు టిప్పర్లు, ఎక్స్‌కవేటర్లతో కొండ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు చేస్తున్నారు. నిత్యం వందల టిప్పర్లలో గ్రావెల్ తరలిపోతున్నా మైనింగ్, రెవెన్యూ అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడటం లేదు. అయితే అనుమతులు లేకుండా కొండ చుట్టూ రోడ్డు ఎందుకు వేస్తున్నారనే దానిపై భక్తులు,



చదును చేస్తున్న అక్రమార్కులు

ఆలయ అర్చకులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రావెల్ అక్రమ తవ్వకాల కోసమే రోడ్డు వేస్తున్నారా అని ప్రశ్నించే వారిని అక్రమార్కులు బెదిరిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అనుమతులు లేకుండా కొండను గుల్ల చేస్తున్నా జడ్పీ అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలున్నాయి.

రెవెన్యూ అధికారుల రాకతో పరారీ

స్థానికుల ఫిర్యాదుతో గురువారం రెవెన్యూ అధికారులు కైలాసగిరి వద్దకు వచ్చారు. వీరిని రాకను గమనించిన అక్రమార్కులు ఎక్సకవేటర్, టిప్పర్లను అక్కడి నుంచి తరలించారు.



నైపుణ్యాల పెంపుతో.. పోటీ ప్రపంచంలో రాణించాలి

ఏఎన్‌యూ 49వ వ్యవస్థాపక దినోత్సవంలో వీసీ ఆచార్య గంగాధరరావు

స్వర్ణోత్సవ లోగోను ఆవిష్కరిస్తున్న పూర్వ ఉప కులపతులు, వీసీ, రిజిస్ట్రార్ తదితరులు

8

నిధుల కేటాయింపుల్లో జడ్పీటీసీలకే మొదటి ప్రాధాన్యం

● జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా


ఒకటవ స్థాయి సంఘ సమావేశంలో జడ్పీ చైర్‌పరన్ కత్తెర హెనీ క్రిస్టీనా, సీఈఓ జ్యోతి బసు

గుంటూరు సిటీ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ నిధుల కేటాయింపులో జడ్పీటీసీ సభ్యులకే మొదటి ప్రాధాన్యం ఉంటుందని చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా స్పష్టం చేశారు. జడ్పీటీసీలు అడిగిన పనులకు నిధులు కేటాయించిన తర్వాతే మిగిలిన వారికి ఇస్తున్నామని పేర్కొన్నారు. గురువారం జడ్పీ కార్యాలయంలో 1, 2, 3, 4, 5, 6, 7 స్థాయి సంఘాల సమావేశాలు నిర్వహించారు. 3వ స్థాయి సంఘం మినహా, మిగిలిన అన్ని సంఘాలకు కోరం సరిపోయింది. ఒకటవ స్థాయి సంఘం సమావేశంలో నిధుల కేటాయింపు వ్యవహారంపై చర్చ జరిగింది. నరసరావుపేట జడ్పీటీసీ చిట్టిబాబు మాట్లాడుతూ.. ఏడాది క్రితం ప్రతి పాదించిన పనులను ఇంత వరకు అజెండాలో చేర్చలేదని అసహనం వ్యక్తం చేశారు. నరసరావుపేటకు గతంలోనే రూ. 4 కోట్లు కేటాయించిన విషయాన్ని జడ్పీ చైర్‌పర్సన్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. జడ్పీటీసీ సభ్యుల ప్రతిపాదనలను తన కార్యాలయం నుంచి అధికారులకు ఎప్పుడో పంపానని వెల్లడించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో జడ్పీటీసీలు ప్రతిపాదించిన పనులకు ప్రాధాన్యం ఇస్తామని చైర్‌పర్సన్, సీఈఓ హామీ ఇచ్చారు. నాదెండ్ల జడ్పీటీసీ కాట్రగడ్డ మస్తాన్‌రావు మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో నిర్వహించిన వేలం పాటను రద్దు చేసి, మళ్లీ నిర్వహించాలని కోరారు... అందుకు నిబంధనలు ఒప్పుకోవని సీఈఓ స్పష్టం చేశారు. ఆయా శాఖల జిల్లా అధికారులు చేపడుతున్న వివిధ కార్యక్రమాలను వివరించారు.

రీ-సర్వే పరిశీలనలో 70 మంది సివిల్ జడ్జిల బృందం


రీసర్వే తీరును జడ్జిలకు వివరిస్తున్న సర్వేయర్లు

దుగ్గిరాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): డ్రోన్‌ల ద్వారా తీసిన చిత్రాలను సరిచేసి.. భూమి వాస్తవ రూపానికి అనుగుణంగా మార్చిన చిత్రాలు (ఓఆర్ఐ) సర్వేలో ఉపయోగ పడతాయని తెనాలి డివిజన్ సర్వే ఇన్‌స్పెక్టర్ పార్థసారథి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలకు చెందిన 70 మంది సివిల్ జడ్జిల బృందం భూ-సర్వే జరుగుతున్న తీరును క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు మండలంలోని తుమ్మపూడి గ్రామానికి గురువారం చేరుకుంది. తెనాలి - విజయవాడ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న ఓ పొలంలో సర్వే సిబ్బంది తమ వద్దనున్న సర్వే ఉపరణాల ద్వారా భూ-రీసర్వే గురించి వివరించారు. వీఆర్ఓ, విలేజ్ సర్వేయర్, వీఏఓల బృందం సర్వే చేసిన అనంతరం గ్రౌండ్ ట్రూతింగ్, గ్రామ సరిహద్దుల నిర్ణయం, ప్రభుత్వ భూములకు సంబంధించి పాయింట్లను గుర్తించి సర్వే రాళ్లను ఏర్పాటు చేయడం, ప్రస్తుతం భూమి మీదున్న రైతులు, వారి భూమి విలువ, అడంగల్‌లో నమోదు చేయడాన్ని వివరించారు. సర్వే పూర్తయ్యాక యజమానికి 9-2 నోటీసులు అందించి, తప్పులు ఉంటే వాటిని సరిచేయడం, ఎల్‌పీఎం జారీ విధానం గురించి తెలియజేశారు. ఒక ఎకరం పొలం కలిగి ఉంటే.. ఇద్దరికీ సమానంగా ఏ విధంగా విభజించాలో, క్రయవిక్రయాల సమయంలో ఆన్‌లైన్ సబ్ డివిజన్ చేయాలో తదితర అంశాలను సివిల్ న్యాయమూర్తుల బృందానికి వివరించారు. దుగ్గిరాల, తాడేపల్లి, పెదకాకాని మండల సర్వేయర్లు గోపాలరావు, రవితేజ, వీరాంజనేయులు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

ముగిసిన విద్యుత్ ఉద్యోగుల..

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు


గుంటూరు సర్కిల్ జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న సీఎండీ పుల్లారెడ్డి, డైరెక్టర్ మురళీకృష్ణయాదవ్ తదితరులు

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): గుంటూరులోని అడవి తక్కెళ్ళపాడు సబ్‌స్టేషన్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన విద్యుత్‌శాఖ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు గురువారంతో ముగిశాయి. రాష్ట్రంలోని మూడు డిస్కంలతో పాటు ఏపీ జెన్‌కో, ట్రాన్స్‌కో లోని టీంలు టెన్నిస్, బాస్కెట్‌బాల్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జేకేసీ కళాశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఏపీ సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఒత్తిడికి గురయ్యే ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడంతో మానసిక ఉల్లాసంతో పాటు.. శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. టెన్నిస్‌లో గుంటూరు ఆపరేషన్ సర్కిల్‌కు మొదటి బహుమతి, ద్వితీయ బహుమతి నెల్లూరు ఆపరేషన్ సర్కిల్, తృతీయ బహుమతి విద్యుత్ సౌధ (విజయవాడ) ఉద్యోగుల జట్లు నిలిచినట్లు తెలిపారు. బాస్కెట్ బాల్ పోటీల్లో రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజక్ట్ మొదటి బహుమతి, రెండో బహుమతి ఎన్‌టీపీసీ (విజయవాడ), మూడో బహుమతి గుంటూరు ఆపరేషన్ సర్కిల్ సాధించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా విజేతలైన ఉద్యోగులకు సీఎండీ పుల్లారెడ్డి చేతుల మీదుగా బహుతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీడీసీఎల్ డైరెక్టర్‌లు మురళీకృష్ణయాదవ్ (టెక్నికల్), ఎస్ వెంకటేశ్వర్లు (ఫైనాన్స్), గుంటూరు సర్కిల్ ఆపరేషన్ ఎస్ఈ చల్లా రమేష్, ఎస్ఏవో పాశం రామిరెడ్డి, గుంటూరు-1 ఆపరేషన్ ఈఈ తిరుమలశెట్టి శ్రీనివాసబాబు పలువురు అధికారులున్నారు.

కొరియన్ భాషతో భవిష్యత్తు అవకాశాల విస్తరణ

● కౌన్సిల్ జనరల్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ కొరియా చాంగ్ న్యూన్ కిమ్


మాట్లాడుతున్న కిమ్, విద్యార్థినుల నృత్యాలు

గుంటూరు(విద్య), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కొరియన్ భాషా అభ్యాసం కొనసాగిస్తూ.. ఉన్నత స్థాయి ప్రావీణ్యం సాధించడం ద్వారా భారత విద్యార్థులు, యువతకు కొరియా, కొరియన్ కంపెనీలతో భవిష్యత్తు అవకాశాలను విస్తరించవచ్చని చెన్నైలోని కౌన్సిల్ జనరల్ ఆఫ్ ద రిపబ్లిక్ ఆఫ్ కొరియా చాంగ్ న్యూన్ కిమ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని ఆఫీస్ ఆఫ్ డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఆధ్వర్యంలో గురువారం "కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్"ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చాంగ్ న్యూన్ కిమ్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రపంచ దేశాల మధ్య నెలకొన్న పోటీ పరిస్థితుల్లో ఆసియా ఖండంలో భారత్, కొరియా కీలక భాగస్వాములని పేర్కొన్నారు. కొరియా సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, భారతదేశ ప్రజలు విపరీతంగా ఆదరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగార్జున సాగర్‌లో 311.44 టీఎంసీలు

విజయపురిసౌత్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటి మట్టం గురువారం నాటికి 589.80 అడుగులు ఉంది. ఇది 311.44 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,700, ఎడమ కాలువ ద్వారా 6,949 , ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,698, ఎస్ఎల్‌బీసీ ద్వారా 2,400, ఎల్ఎల్‌సీ ద్వారా 300, మొత్తం ఔట్‌ఫ్లో 53,047 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో 80,714 క్యూసెక్కులుగా ఉంది.

పులిచింతలలో 43.79 టీఎంసీలు..

అచ్చంపేట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో గురువారం 43.79 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 32,726 క్యూసెక్కుల నీరు పులిచింతల ప్రాజెక్టుకు చేరుతోంది. ప్రాజెక్టు వద్ద 16,600 క్యూసెక్కులు పవర్ జనరేషన్ ద్వారా, 400 క్యూసెక్కులు లీకుల ద్వారా, ఒక గేటు ద్వారా 24,063, మొత్తం 41,063 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లాకు..

2,640 మెట్రిక్ టన్నుల యూరియా


యూరియా నిల్వలను పరిశీలిస్తున్న జేసీ, డీఏఓ

గుంటూరు సిటీ, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లాకు మరో 2,640 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చింది. గుంటూరు సమీపంలోని రెడ్డిపాలెం రైల్వే స్టేషన్‌కు చేరిన యూరియా నిల్వలను జేసీ అశుతోష్ శ్రీవాస్తవ గురువారం పరిశీలించారు. యూరియాను సొసైటీలు, మార్క్‌ఫెడ్, ప్రైవేట్ డీలర్లకు దామాషా పద్ధతిలో కేటాయిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి అయితా నాగేశ్వరరావు తెలిపారు.

మంత్రి నారా లోకేశ్ కృషితో..

స్వస్థలాలకు తెలుగువారు

● టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి



నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారు మంత్రి నారా లోకేశ్ కృషితో స్వస్థలాలకు తీసుకురావడం జరుగుతుందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ గురువారం పేర్కొన్నారు. తెలుగు వాళ్లు ఎక్కడ ఏ ఆపదలో ఉన్నా స్పందించి సురక్షితంగా స్వస్థలాలకు చేరుస్తున్నటువంటి యంగ్ డైనమిక్ లీడర్ నారా లోకేశ్ అని కొనియాడారు. అన్నారు. నేపాల్‌లో జరుగుతున్న మారణ హోమంలో తెలుగు ప్రజలు చిక్కు కున్నారనే విషయం తెలిసిన వెంటనే.. క్షణం కూడా ఆలస్యం చేయకుండా అనంతపురం పర్యటన రద్దు చేసుకున్నారని గుర్తుచేశారు. సచివాలయం రియల్ టైమ్ గవర్నెన్స్ రూమ్‌ని కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చి వేగవంతంగా చర్యలు చేపట్టారన్నారు. బాధితులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ.. లోకేషన్ కోఆర్డినేటర్లతో రూట్ మ్యాప్ సిద్ధం చేయించి, ఢిల్లీలోని ఏపీ భవన్‌లో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో ఒక నాయకుడు ఆంధ్ర ప్రజలు నేపాల్‌లో చిక్కుకున్న ఘటనపై నోరు మెదపక పోవడమే కాకుండా.. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే వ్యాఖ్యలు చేస్తూ తన ఉనికిని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

తెలుగు వారికి ఎక్కడ ఆపద ఉంటే..

అక్కడ టీడీపీ ఉంటుంది: యరపతినేని

● నేపాల్ ఘటనలో లోకేశ్ స్పందన భేష్



పిడుగురాళ్ల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలుగు వారికి ఎక్కడైనా ఆపద అనే పదం వినిపిస్తే అక్కడ టీడీపీ అండగా ఉంటుందనేందుకు నేపాల్ ఘటనతో లోకేశ్ మరోసారి రుజువు చేశారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం పేర్కొన్నారు. నేపాల్‌లో జరుగుతున్న మారణ హోమంలో చిక్కుకున్న తెలుగు వారిని రక్షించేందుకు అనంతపురం పర్యటన కూడా రద్దు చేసుకొని సచివాలయానికే పరిమితమయ్యారన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ సెంటర్ నుంచి కమాండ్ కంట్రోల్ ద్వారా సహాయక చర్యలు వేగవంతం చేశారని పేర్కొన్నారు. ప్రత్యేక విమానం ద్వారా 215 మందిని స్వస్థలాలకు తీసుకురావడంలో లోకేశ్ కీలకపాత్ర వహించారన్నారు.

మంత్రి లోకేశ్ చొరవ అభినందనీయం

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో చోటుచేసుకుంటున్న హింసాత్మక ఆందోళనల నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన తెలుగువారిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడంలో కూటమి ప్రభుత్వం చొరవ మానవీయ విలువలకు ప్రతిబింబంగా నిలిచిందని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు గురువారం తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని నేపాల్‌లోని తెలుగు వారిని రక్షించి, స్వదేశానికి తిరిగి తీసుకువచ్చే చర్యలు వేగంగా, సమర్థంగా జరుగుతున్నాయని తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం నేపాల్‌లో చిక్కుకున్న వారిని తీసుకురావడానికి ఇలాంటి ప్రయత్నం చేయలేదని, కూటమి ప్రభుత్వమే ఈ విధంగా ఏర్పాట్లు చేసిందన్నారు. ప్రజల పట్ల బాధ్యత, సంక్షేమ దృక్పథానికి ఇది నిదర్శనంగా పేర్కొన్నారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి లోకేష్ అనంతపురం పర్యటన రద్దు చేసుకుని మరీ అమరావతిలోని ఆర్టీజీఎస్ ఆఫీస్‌కు చేరుకుని ఎప్పటికప్పుడు సమీక్షించడం, ప్రభుత్వం ఢిల్లీలో ప్రత్యేక విమానం ఏర్పాటు చేయడం ద్వారానే తక్షణ ఉపశమనం అందించగలిగామన్నారు.

సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపిక


బాల బాలికల సెపక్ తక్రా జిల్లా జట్లు

సత్తెనపల్లి రూరల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అండర్-14, 17 బాల బాలికల జిల్లా సెపక్ తక్రా జిల్లా జట్ల ఎంపికలు మండలంలోని నందిగామ జడ్పీ హైస్కూల్‌లో గురువారం జరిగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి బాల బాలికల విభాగంలో 150 మంది క్రీడాకారులు హాజరైనట్టు జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్ తెలిపారు. జట్లకు ఎంపికైన క్రీడాకారులు త్వరలో 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. సెలక్షన్ కమిటీ సభ్యులుగా లాకు పిచ్చయ్య, బి. అనీల్ దత్త నాయక్, కోనంకి కిరణ్ కుమార్ వ్యవహరించారు. పీడీలు దాసరి కోటేశ్వర రావు, పాఠశాల హెచ్ఎం కాకరపర్తి శ్రీనివాసరావు, వ్యాయామ ఉపాధ్యాయులు గండు సాంబశివరావు, తులసీ రామ్ నాయక్, రత్నాకర్, మెహబూబీ, కె. స్వాతి, సీహెచ్ అనూష పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల.. కాంట్రాక్టర్లను బెదిరించడం దుర్మార్గం

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు


సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని పేదలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందడం జగన్‌కు ఇష్టంలేదని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అందుకే ప్రభుత్వం త్వరగా పూర్తిచేయాలనుకుంటున్న మెడికల్ కాలేజీ నిర్మాణ పనులను అడ్డుకుంటామని, కాంట్రాక్టులు పొందినవారి టెండర్లు రద్దుచేస్తామని జగన్ బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. గురువారం తన నివాసంలో నాదెండ్ల, యడ్లపాడు మండలాల పరిధిలోని పలువురికు రూ.25 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి వర్గాల ఆరోగ్యరక్షణ కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు త్వరలో సంజీవని పథకాన్ని తీసుకురాబోతున్నారని చెప్పారు. మెడికల్ కాలేజీల నిర్మాణంలో ప్రభుత్వం అనుసరిస్తున్న పీపీపీ విధానం తనకు ఎందుకు నచ్చలేదో జగన్ సమాధానం చెప్పాలని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. పీపీపీ విధానమంటే గతంలో తాను అవలంబించిన డీబీటీ విధానంలా అవినీతికి ఆస్కారం ఉండేది కాదనే నిజాన్ని జగన్ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల టీడీపీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.


నేపాల్‌లో తెలుగు ప్రజలకు రక్షగా నారా లోకేశ్

● ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్



పొన్నూరుటౌన్, సెప్టెంబరు11 (ఆంధ్రజ్యోతి): సంక్షోభ నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలుగు వారికి అండగా నిలిచి.. వారిని సురక్షితంగా..ఏపీకి రప్పించడంలో యువనేత మంత్రి నారా లోకేశ్ కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ గురువారం కొనియాడారు. తెలుగు ప్రజల పట్ల టీడీపీ చిత్తశుద్ధిని.. ప్రభుత్వానికి ఉన్న బాధ్యతను మంత్రి లోకేశ్ చాటి చెప్పారన్నారు. తెలుగు వారిని.. అనుక్షణం కాపాడుకునేలా ఒక్క సమాచారంతో స్పందించి.. అనుక్షణం చర్యలు చేపట్టిన యువ నేతకు దేశ వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. తెలుగు వారికి విపత్తులు, ఆపద పదం వినపడితే మొదటి స్పందించింది తెలుగుదేశం పార్టీ, ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు అన్నారు. తాతా తండ్రులను అనుసరించడమే కాకుండా నారా లోకేశ్ నేడు చేసిన కృషి వారందరికీ తగ్గ భవిష్యత్తు నాయకుడిగా చాటారన్నారు. ఢిల్లీలోని ఏపీ భవన్లో అత్యవసర హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ప్రజలకు ఆహారం మీరు వసతి సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపట్టడం కేంద్ర సహకారంతో సమన్వయంతో ఆపదలో ఉన్న ఒక్కొక్కరిని సురక్షితంగా రక్షించడానికి లోకేశ్ పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లారన్నారు. నేపాల్ లో జరుగుతున్న అల్లర్లలో చిక్కుకున్న సుమారు 215 తెలుగు ప్రజలను సురక్షితంగా మాతృభూమికి తీసుకురావడంలో లోకేష్ పాత్ర కీలకమన్నారు.

'వీఐటీ'లో నేషనల్ సెమీ కండక్టర్ టెక్నాలజీ సింపోజియం


పాల్గొన్న ప్రముఖులు, యాజమాన్య సభ్యులు

తుళ్లూరు, (ఐనవోలు) సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): నేషనల్ సెమీ కండక్టర్ టెక్నాలజీ సింపోజియం (ఎన్ఎస్‌టీఎస్) 2025 ప్రారంభోత్సవం రాజధాని అమరావతిలోని వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయంలో ఘనంగా గురువారం ప్రారంభమైంది. ఈ సింపోజియం ఈ నెల 13 తేదీ వరకు జరగనుంది. ఈ మూడు రోజుల సింపోజియంను వీఐటీ-ఏపీ విశ్వవిద్యాలయం, ఎల్ట్రానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి అనుసంధన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్, స్టూడెంట్ బ్రాంచ్, మైక్రోవేవ్ థియరీ అండ్ టెక్నిక్స్ సొసైటీ మద్దతు ఇస్తున్నాయి. స్వదేశీ ఆవిష్కరణ, నైపుణ్య అభివృద్ధి, పరిశ్రమ-విద్యా సహకారంపై దృష్టి సారించడం ద్వారా భారతదేశం సెమీ కండక్టర్ ప్రస్థానాన్ని ముందుకు తీసుకువెళ్లడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వీఐటీ పేర్కొంది. ఈ సింపోజియంలో 400 మందికి పైగా ప్రతినిధులు, ప్రపంచ, జాతీయ కంపెనీల నుంచి 20 మందికి పైగా పరిశ్రమ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపింది. ఈ కార్యక్రమంలో 12 మంది నిపుణుల చర్చలు, ఓపెన్ చిప్ డిజైన్, ఎడ్జ్ కంప్యూటింగ్ నుంచి మొబిలిటీ, హెల్త్‌కేర్ స్వదేశీ ఆవిష్కరణల వరకు అంశాలను కవర్ చేసే రెండు ప్యానెల్ చర్చలు ఉన్నాయి. ప్రారంభ రోజున వర్సిటీ ఇన్వెంటిజ్, సాయంట్ ఇండియా అనే నాలుగు మార్గదర్శక కంపెనీలతో వ్యూహాత్మక అవగాహన ఒప్పందాలు మీద సంతకాలు జరిగాయి. ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ కె.మధుమూర్తి, సీఐఐ ఆంధ్ర ప్రదేశ్ వైస్ చైర్మన్, అపెక్స్ సొల్యూషన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నరేంద్ర కె.శరణం, వీఐటీ వర్సిటీ వైస్ చాన్సలర్ ఎస్.వి. కోటారెడ్డి మాట్లాడారు. ప్రొఫెసర్ పరుచూరి వెంకటేశ్వరరావు, శరవణన్ జయరామన్, ప్రొఫెసర్ డాక్టర్ అమీత్ చవాన్, డాక్టర్ ఉమాకాంత్ నందా తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.45 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	135, 145, 155
చికెన్ విత్ స్కిన్(కిలో)	260.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	270.00

గడువు.. మూడు రోజులే

(5వ పేజీ తరువాయి)

జిల్లాలో 30 బార్లకు రెం డు దరఖాస్తులు వచ్చాయి. అంటే ఇప్ప టి వరకు మూడు జిల్లాల పరిధిలో బార్ల ఏర్పాటుకు ప్రభుత్వం జారీ చేసిన రీ నోటిఫికేషన్‌కు స్పందన తీసికట్టుగా నే ఉన్నట్లు అర్థమవుతోంది. బాపట్ల జిల్లాలో 19 బార్లలో తొలి విడతలో నాలుగు బార్లకు లాటరీ నిర్వహించారు. మిగిలిన 15 బార్లకు రీ నోటిఫికేషన్ జారీ చేయగా నిబంధనల ప్రకారం 60 దరఖాస్తులు రావాల్సి ఉండగా ఐదు మాత్రమే రావడంపై ఎక్సైజ్ అధికారులు విస్తుపోతున్నారు. గుంటూరు జిల్లాలో 110 బార్లకు 43 బార్లకు లాటరీ నిర్వహించగా మిగిలిన 67 బార్లకు రీ నోటిఫికేషన్ ఇచ్చారు. కాగా ఇప్పటి వరకు మంగళగిరి, పొన్నూరులో ఒక్కొక్క బార్‌కు నాలుగేసి చొప్పున మాత్రమే దరఖాస్తులు వచ్చాయి. పల్నాడు జిల్లాలో 49 బార్లకు తొలివిడతలో 19 బార్లను లాటరీ ద్వారా కేటాయించారు. మిగిలిన 30 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించగా పిడుగురాళ్లలో రెండు బార్లకు ఒక్కొక్క దరఖాస్తు మాత్రమే వచ్చాయి. కాగా రీ నోటిఫికేషన్ గడువు ప్రకారం శుక్రవారం వచ్చే దరఖాస్తులపైనే ఎక్సైజ్ అధికారులు ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే పలు దఫాలుగా ఆశావహులతో సమావేశమైన అధికారులు దరఖాస్తు చేయాల్సిందిగా కోరారు. ఓ వైపు వ్యాపారుల నుంచి స్పందన లేకపోవడం, మరోవైపు ముంచుకొస్తున్న గడువు, ఉన్నతాధికారుల ఒత్తిళ్లతో నేపథ్యంలో ఏమిచేయాలో పాలుపోక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. అయితే ఉన్నతాధికారులు మాత్రం సగం బార్లకు అయినా దరఖాస్తులు రావాలని, లేనిపక్షంలో వైఫల్యంగా భావించి చర్యలు తప్పవనే సంకేతాలను ఇప్పటికే అధికారులకు పంపారు. దీంతో ముందునుయ్యి వెనక గొయ్యిలాగా ఎక్సైజ్ అధికారుల పరిస్థితి మారింది. చివరి ప్రయత్నంగా గతంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారితో పాటు, బార్ల వ్యాపారంలో అనుభవం ఉన్న వారితో శుక్రవారం మరోమారు సంప్రదింపులు జరపడానికి ఎక్సైజ్ విభాగం సిద్ధమవుతోంది. బార్ల వ్యాపారం లాభసాటిగా ఉంటుందని దరఖాస్తులు చేయాలని అటు అసోసియేషన్ నాయకులతో పాటు ఈ రంగంలో అనుభవజ్ఞులను అధికారులు కోరుతున్నారు.

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు: ఏపీటీఎఫ్

గుంటూరు(విద్య), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల, ఉద్యోగుల ఆర్థిక డిమాండ్స్‌పై ప్రభుత్వ సచివాల దోరణిని నిరసిస్తూ ఉపాధ్యాయులు గురువారం నల్ల బ్యాడ్జీల తో పాఠశాలలకు హాజరయ్యారు. ఏపీటీఎఫ్ రాష్ట్రసంఘం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలోని మండలాల్లో ఉపాధ్యాయులు ప్రభుత్వంపై తమ అసంతృప్తిని తెలియజేశారని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీదల్ తెలిపారు. నిరసన వారం కార్యక్రమంలో భాగంగా తెలిపారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. శుక్రవారం అన్ని మండల కేంద్రాల్లో ఉపాధ్యాయులు నిరసన చేపట్టి అనంతరం తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పిస్తామని తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

22న దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం ఎన్నికల ప్రక్రియ

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): శ్రీ అఖిల భారత రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజం నూతన పాలకవర్గం ఎన్నికల ప్రక్రియను ఈ నెల 22న ప్రారంభించనున్నట్లు ఎన్నికల పర్యవేక్షకుడు, విశ్రాంత పోలీస్ అధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం స్థానిక అరండల్‌పేట, శ్రీలంధ్ర రాష్ట్ర దేశీయ విశ్వబ్రాహ్మణ సమాజంలో ఎన్నికల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల తేదీ, ఇతర వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఆసక్తి గలవారు 9951758577 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

చలో విజయవాడ జయప్రదం చేయండి

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఆటో కార్మికుల సమస్యలపై ఈ నెల 18న తలపెట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలని ఆల్ ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నపనేని శివాజీ పిలుపునిచ్చారు. పాతగుంటూరు, సీఐటీయూ కార్యాలయంలో జరిగిన ఆటో రవాణ కార్మిక సంఘాల ఐక్యవేదిక సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 21 రద్దు, ఆటో కార్మికులకు సాధికారిత బోర్డు, ఇంధన ధరల తగ్గింపు, సంక్షేమ బోర్డు ఏర్పాటు, వాహనమిత్ర రూ 30 వేలకు పెంపుతో తదితర సమస్యలపై జరిగే నిరసనల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

ప్రభుత్వాస్పత్రిలో ప్రతి విభాగం బలోపేతం

● డిజిటల్ రేడియోగ్రఫీని ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్



మెషిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

గుంటూరు (మెడికల్), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ప్రతి విభాగానికి అవసరమైన పరికరాలు, ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తు న్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ మొహమ్మద్ నసీర్ అహ్మద్ తెలిపారు. గురువారం ప్రభుత్వాస్పత్రి రేడియాలజీ విభాగంలో రూ 13 లక్షలతో ఏర్పాటు చేసిన డిజిటల్ రేడియోగ్రఫీ మెషిన్‌ను సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వితో కలిసి ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్స్ రే వైద్య సేవ నిడులతో డిజిటల్ రేడియోగ్రఫీ మెషిన్‌ను సమకూర్చినట్లు తెలిపారు. ఈ మెషిన్‌కు రోజుకు సుమారు 400 వరకు ఎక్స్‌రేలు తీసే సామర్థ్యం ఉంటుందని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వాస్పత్రిలో ఆరు ఎక్స్‌రే మిషన్లు ఉన్నాయని తెలిపారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో 3500 వైద్యులు, వైద్య సిబ్బంది పోస్టుల భర్తీకి చర్యలు తీసుకున్నారని చెప్పారు. సీఎం సహాయనిధి ద్వారా పేదలకు అత్యవసర సమయంలో ప్రైవేటు వైద్యం చేయించుకునే అవకాశం కల్పించారని తెలిపారు.

సమ్మె కాలపు ఒప్పందాల జీవోను విడుదల చేయాలి



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు, పాల్గొన్న సీఐటీయూ నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల 17 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలకు జీవో రూపంలో విడుదల చేయా లని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. పాత గుం టూరు, సీఐటీయూ కార్యాలయంలో గురువారం జరిగిన జిల్లా విస్తృత సమావే శంలో ఆయన మాట్లాడారు. ఒప్పందాల జీవోలు ఇవ్వాలని ముఖ్యమంత్రి మున్సిపల్ మంత్రి, మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శిని అనేకసార్లు కలిసినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ సమస్యల పరిష్కా రానికై ఈ నెల 18న రాష్ట్రంలోని అన్ని మున్సిపల్ పట్టణాలలో ర్యాలీలు, 20, 21, 22 తేదీలలో విజయవాడలో రిలే నిరాహారదీక్షలు, 23న మహాధర్నా నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, శ్రీనివాసరావు, వెంగయ్య, వెంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

14న బ్రాహ్మణోత్తమ ఉపాధ్యాయులకు సత్కారం

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): బావి భారత పౌరులను తీర్చిదిద్దుతున్న బ్రాహ్మణోత్తమ ఉపాధ్యాయులను బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య ఆధ్వర్యంలో ఈనెల 14న బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవాసమితి కార్యాలయంలో ఘనంగా సత్కరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు జ్వాలాపురం శ్రీకాంత్ తెలిపారు. బ్రాహ్మణ సేవా సమితి కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్రాహ్మణ వర్ణానికి చెందిన ఉపాధ్యాయులు తమ అపార మేధా సంపత్తితో విద్యార్థులు ను సన్మార్గంలో నడిపిస్తూ సమాజంపై తమ గురుతర బాధ్యతను నిర్వహిస్తున్నారన్నా రు. వారి సేవలను గుర్తించి వారిని సత్కరిస్తున్నట్లు తెలిపారు.

నేపాల్‌లో చిక్కుకున్న తెలుగువారిని సురక్షితంగా చేర్చిన మంత్రి లోకేశ్

● ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న తెలుగు ప్రజలను మంత్రి నారా లోకేశ్ సురక్షితంగా తీసుకొచ్చారని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రజలపై తమ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు పశ్చిమ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేపాల్‌లో జరిగిన అల్లర్లలో చిక్కుకుపోయిన సుమారు 200 మంది తెలుగు ప్రజలను సురక్షితంగా స్వస్థలాలకు తీసుకురావడంలో ఐటీ మంత్రి లోకేశ్ కీలకపాత్ర పోషించారని చెప్పారు. తెలుగువారికి ఎక్కడ ఆపద వచ్చినా ఆదుకునే దంలో తమ పార్టీ ఎప్పుడూ ముందుంటుందని ఆయన మరోసారి చాటి చెప్పారన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఆలపాటి

ఉపాధ్యాయుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

● ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

గుంటూరు(విద్య), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వానికి ఉపాధ్యాయులు వెన్నుదన్నుగా నిలవాలని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి చేశారు. గురువారం లక్ష్మీపురంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌ఖలీల్ అధ్యక్షత వహించారు. ఆలపాటి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులని బార్‌ల ముందు నిలబెట్టి డ్యూటీలు వేశారని, అలాగే ఉపాధ్యాయులకు రావలసిన అనేక ప్రయోజనాల్లో కోత విధించిందని విమర్శించారు. ఇందుకు భిన్నంగా ప్రస్తుత ప్రభుత్వం పని చేస్తుంద న్నారు. మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం ప్రవేశ కొత్తగా ప్రవేశపెట్టిన అసైన్‌మెంట్ బుక్స్ మూల్యాంకన పద్ధతుల విధానంపై సమీక్షిస్తామన్నారు. కార్యక్రమంలో ఎన్‌టీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనిగల హైమారావు పాల్గొన్నారు. అనం తరం నోబుల్ టీచర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక గురువారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు పుల్లగూర సాయి విశ్వనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్. భాస్కరరావు, ఆర్థిక కార్యదర్శిగా కెనిగా శేషు తదితరులను ఎన్నుకున్నారు.

బాలికలు తమ హక్కులను తెలుసుకోవాలి

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఎలా మెలగాలి అనే దానిపై బాలికలు స్పష్టమైన అవగాహన కలిగియుండాలని ఐసీడీఎస్ సీడీపీవో బీ అరుణ సూచించారు. గురువారం ఐసీడీఎస్ గుంటూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని ఐదు, ఆరు సెక్టార్లలో ఉన్న వెంగళరావునగర్ బాలికోన్నత పాఠశాలలో సంకల్ప కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ బాలికలు చిన్నతనం నుంచే హక్కులపై అవగాహన పెం పొందించుకోవాలన్నారు. కార్యక్ర మంలో 53వ డివిజన్ టీడీపీ నాయకుడు గుడిమెట్ల దయారత్నం, సూపర్‌వైజర్ శ్యామల, హెచ్‌ఎం పాల్గొన్నారు.

మేజర్ డ్రెయిన్స్‌లో వ్యర్థాల తొలగింపుపై దృష్టి సారించాలి

● వర్షాలపై 24 గంటలు కాల్ సెంటర్ ఏర్పాటు ● కమిషనర్ పులి శ్రీనివాసులు



మురుగు కాలువను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

గుంటూరు(కార్పొరేషన్), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మేజర్ అవుట్‌ఫాల్ డ్రెయిన్లలో వ్యర్థాల తొలగింపుపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని, నగర ప్రజలు వర్షాలపై సమస్య ఎదుర్కొంటే కాల్ చేయడానికి 24గంటలు అందుబాటులో నగరపాలక సంస్థ కాల్ సెంటర్ 0863-2345103 సిద్ధం చేశామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం నల్లపాడు రోడ్ అవుట్ ఫాల్ డ్రైన్, శ్రీరామ్‌నగర్ రోడ్డు ఆక్రమణల తొలగింపు, ఎస్వీఎస్ కాలనీ, విద్యానగర్ ప్రాంతాల్లో పర్యటించి అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

15 రోజుల గడువులోగా మా సమస్యలు పరిష్కరించాలి

ఐకాస గుంటూరు నగర కమిషనర్ శ్రీనివాసులుకు ఉద్యమ కార్యాచరణ నోటీసును గుంటూరు నగర వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు అందజేశారు. ఉద్యోగుల ఐక్యవేదిక పిలుపు మేరకు గురువారం కమిషనర్‌ని కలిసి ఉద్యమ కార్యాచరణ నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు సర్వేల నుంచి విముక్తి కల్పించాలని, మాతృశాఖలకు అప్పగించాలని, నోషనల్ ఇంక్రిమెంట్లు, రావాల్సిన బకాయిలు ఇవ్వాలని, బదిలీలకు సంబంధించి స్పష్టమైన విధివిధానాలతో జీవో ఇవ్వాలని, సచివాలయ ఉద్యోగుల సీనియార్టీ జాబితా ప్రచురించాలని ఆ నోటీసులో పేర్కొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు షేక్ అబ్దుల్ రజాక్, ధనలక్ష్మి, మధులత, సందీప్, అనురాధ, మధు, సతీష్ పాల్గొన్నారు. రాన్నట్ల 15 రోజుల్లోగా తమ సమస్యలు పరిష్కరించా

పోరాటాలతోనే ఐసీడీఎస్ పరిరక్షణ

● అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ



మాట్లాడుతున్న సుబ్బరావమ్మ పాల్గొన్న యూనియన్ నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం (ఐసీడీఎస్) పరిరక్షణకు అంగన్‌వాడీలు పోరాటాలకు సిద్ధం కా వాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ పిలుపునిచ్చారు. గురువారం పాత గుంటూరు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఎం.ధనలక్ష్మి అధ్యక్షతన 10వ జిల్లా మహాసభ జరిగింది. సుబ్బరావమ్మ మాట్లాడుతూ ప్రధాని మోదీ 2014 ఎన్నికల ప్రచారంలో భాగం గా అంగన్‌వాడీల వేతనాలు పెంచుతామని, ఐసీడీఎస్‌ను బలోపేతం చేస్తా మని వాగ్దానం చేశారన్నారు. మూడుసార్లు అధికారంలోకి వచ్చినా చిల్లిగవ్వ పెంచలేదని, పథకానికి బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించారన్నారు. ఐసీడీఎస్ ద్వారా పేద గర్భిణులు, బాలింతలు, పిల్లలకు ఎంతో మేలు జరిగిందని అనేక నివేదికలు స్పష్టం చేశాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ పథకం బలో పేతానికి చర్యలు తీసుకోవాలన్నారు. సభలో నాయకులు రేఖ, రాధా, రమణ, జిల్లా సుకన్య ప్రేమలత, రత్నమంజుల, హేమలత, సీపీఎం జిల్లా కార్యదర్శి వై నేతాజీ, బి.లక్ష్మణరావు, డి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకుంటున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో



ఎగ్జిబిషన్‌లో ప్రదర్శిస్తున్న చీరలు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): స్థానిక రాజేంద్రనగర్, శుభం కన్వెన్షన్‌లో ఐదు రోజుల పాటు చేనేత ఉత్పత్తులతో జరుగుతున్న ఇండియన్ సిల్క్ గ్యాలరీ ఎక్స్‌పో వారి చీరల అమ్మకం, ప్రదర్శనలు నగరవాసులను ఆకట్టుకుంటుంది. ప్రదర్శనలో పశ్చిమబెంగాల్ బోటిక్ వస్తువులు, టస్సార్ కాంత అండ్ ప్రింటెడ్, చందేరి, మహేశ్వర్, కోటా, బెంగుళూరు ప్యూర్ క్రేప్ సిల్క్, బీహార్, టస్సార్ వస్త్రాల మెటీరియల్స్, గద్వాల్, కలకత్తా, కాంచీపురం, వెంకటగిరి, ఉప్పాడ జమ్దాని చీరలతో పాటు కాటన్ దుస్తులు, ఆభరణాలు, ఇతర వస్తువులు అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఈ నెల 14వ తేదీ వరకు ఈ ప్రదర్శన జరుగుతుందని, నగర వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అమృత్ భారత్ స్టేషన్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

● రైల్వే పీసీసీఎం ఐటీవై పాండే



మంగళగిరి రైల్వేస్టేషన్‌ని సందర్శిస్తున్న రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఐటీవై పాండే

గుంటూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో అమృత్‌భారత్ స్టేషన్ల కింద మంజూరుచేసిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని దక్షిణమధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఐటీ వై పాండే ఆదేశించారు. గురువారం ఆమె మంగళగిరి రైల్వేస్టేషన్‌ని డివిజనల్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాండే మాట్లాడుతూ కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం, ప్రహరీ, వెయిటింగ్‌హాల్స్, రిటైరింగ్ రూంలు, లిఫ్టులు అమృత్‌స్టేషన్లలో కల్పిస్తామన్నారు. ఫుట్‌బ్రిడ్జిల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయన్నారు. స్టేషన్లకు ఇరుప్రక్కల ప్రవేశమార్గాలు ఉంటాయన్నారు. అనంతరం పట్టాభిపురంలోని రైల్వే కాంక్రీటు బ్రిడ్జిపై రైల్వే సుమేరు స్లీపర్లను తనిఖీ చేశారు. పట్టాభిపురంలోని రైలిన్ కాసిభవన్‌కు చేరుకొని డీఆర్‌ఎం సుదేష్ట సేన్‌తో సమావేశమై చర్చించారు. సమావేశంలో సీనియర్ డీసీఎం సీహెచ్ ప్రదీప్ కుమార్, డీసీఎం-1 కే కమలాకర్‌బాబు, డీసీఎం-2 వినయ్‌కాంత్, సీనియర్ సెక్షన్ ఇంజ నీర్ సతీష్ పాల్గొన్నారు.

హిందూ సంస్కృతికి ప్రతిరూపం స్వామి వివేకానంద



దిగ్విజయ్ దివస్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద హిందూ సంస్కృతికి ప్రతిరూపమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు కొనియాడారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడు పైలా హరికృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పట్టాభిపురంలో దిగ్విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ వ్యక్తుల సోత్ల ల్లోపై దేశ సోత్ల ల్లోపై ఆధారపడి ఉంటుందని 1893 సెప్టెంబరు 11 న చికాగో సర్వమత సమ్మేళన సభలో చేసిన ప్రసంగం ద్వారా హిందూ ధర్మ గొప్పదనాన్ని చాటి చెప్పారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగ యశ్వంత్, ఎక్కల సాయిరాజా తదితరులు పాల్గొన్నారు.

రేషన్ సరుకులను సకాలంలో పంపిణీ చేస్తాం

● జేసీతో డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు

గుంటూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ప్రభుత్వానికి ఎలాంటి చెడ్డ పేరు రాకుండా రేషన్ సరుకులను సకాలంలో పంపిణీ చేస్తామని గుంటూరు నగర రేషన్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు అన్నారు. గురువారం మధ్యాహ్నం డీలర్ల సంఘం నాయకులు కలెక్టరేట్‌లో నూతన జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవని కలిసి సమస్యల ను నివేదించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ తాము సకాలంలో సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. తమకు న్యాయపరమైన కమిషన్ పెంచే దుకు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంఘం నాయకులు తుమ్మల గాంధీ, వీ అంజయ్య, వీపీ రంగారావు, షేక్ జిలాని, సుబ్బారావు, బాబు, మీరా వలి, అల్లాబక్షు, మంగాపార్వతి లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

మతిస్థిమితంలేని బాలుడి అదృశ్యం

గుంటూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): స్థానిక పట్టాభిపురం పోలీస్‌స్టేషన్ పరిధి లోని చంద్రమౌళినగర్ 6వ లైన్‌కు చెందిన చింతమనేని మురళీకృష్ణ(15) అనే మతిస్థిమి తం లేని బాలుడు అదృశ్యమయ్యాడు. గురువారం ఉదయం 11 గంటలకు తన ఇంటి నుంచి చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేదని తండ్రి శ్యామ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మురళీకృష్ణ ఆచూకీ తెలిసిన వారు 8688831343 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): స్థానిక నల్లపాడు పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొత్తూరు సమీపంలో గురువారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో బెంగళూరు పరిధిలోని సీగేపల్లికి చెందిన ఎన్వీ శ్రీమంత(42) మృతిచెందారు. మృతుడి అన్న ఎస్‌వీ రవి ఫిర్యాదు మేరకు.. బెంగళూరుకు చెందిన ప్రేమకుమార్‌కు చెందిన లారీకి శ్రీమంత డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం లారీ యజమాని ప్రేమ్‌కుమార్, శ్రీమంత లారీలో లోడుతో చిలకలూరిపేట వైపునుంచి విజయవాడ వైపు వస్తున్నారు. తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో వీరు ప్రయాణిస్తున్న లారీ పొత్తూరు గ్రామ సమీపానికి వచ్చేసరికి ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్‌గా బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న లారీ అదుపుతప్పి ముందున్న లారీని బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ శ్రీమంత అక్కడికక్కడే మృతి చెందాడు. లారీ యజమాని ప్రేమకుమార్ ఇచ్చిన సమాచారంతో మృతుడి సోదరుడు రవి ఘటన స్థలానికి వచ్చారు.

ఆకట్టుకున్న శ్రీరామాంజనేయ యుద్ధం నాటకం

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): స్థానిక బృందావనగార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ అన్నమయ్య కళావేదికపై గురువారం పీవీ శంకరరావు సౌజన్యంతో శ్రీరామ నాట్యమండలి, యనమదల వారిచే శ్రీరామాంజనేయ యుద్ధం పద్య నాటకం ఆహూతులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ పాలకమండలి, అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారం భించారు. కార్యక్రమం అనంతరం కళాకారులను శంకరరావు ఘనంగా సత్కరించారు.

జనసైనికుల కుటుంబాలకు పవన్ ఆర్థిక సాయం

గుంటూరు (మెడికల్), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఇటీవల రోడ్డుప్రమాదాల్లో మరణించిన జనసైనికుల కుటుంబాలను ఆదుకోవడంలో అధినేత పవన్‌కల్యాణ్ పార్టీ తరఫున ఆర్థికసాయం అందజేశారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.5లక్షలు చొప్పున బీమాచెక్కులు పంపారు. ఏటుకూరు, దోసపర్రు, అనుపాలెం, గణపవరం, కర్లపాలెం, యాజలి, సుద్దపల్లి, మంగళగిరి పట్టణం, తాడేపల్లిలోని పది జనసైనికుల కుటుంబాలకు రూ.50లక్షల విలువైన 10 క్రియాశీలక సభ్యత్వం చెక్కులను పార్టీ అధిష్ఠానం పంపింది. ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కిలారి రోశయ్యతో కలిసి బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేశారు.

పార్టీలో పలువురు చేరికలు..

గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఒకటో డివిజన్‌లోని వెంకటేశ్వరకాలనీకి చెందిన మహిళలు, యువకులు జనసేన పార్టీలో చేరారు. స్థానిక లాడ్జి కూడలిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జనసేన పార్టీ అధ్యక్షుడు జిల్లా వెంకటేశ్వరరావు వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ప్రచారకమిటీసభ్యులు వాకా శ్రీనివాసరావు, కె. షోరికుమార్, పబిమమారెడ్డికిశోర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు రూ.5లక్షల చెక్కును అందజేస్తున్న గాదె, కిలారి

జగన్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నారు..



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్ అయ్యి ప్రజలు సంతోషంగా ఉండడంతో మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడు తున్నారని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ మాజీ చైర్మన్ దాసరి రాజా మాస్టారు అన్నారు. పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లను బాబిలో దూకి చనిపోవాలని జగన్ చేసిన వ్యాఖ్యలు దుర్మార్గమన్నారు. 74 ఏళ్ల వయసులో కూడా రాష్ట్రాభివృద్ధి కోసం నిత్య యువకుడిలా చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. పోరాటతత్వం లేని జగన్‌రెడ్డి బెంగుళూరు పాల కు, చంద్రబాబుకి, వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక దిగజారి వీధి రౌడీలా మాట్లాడుతున్నాడన్నారు. సమావేశంలో కంచర్ల శివరామయ్య, బొబ్బిలి రామారావు, మేకం సైదయ్య తదితరులు పాల్గొన్నారు.


సభాధ్యక్షుడికి, ప్రతిపక్షానికి తేడా తెలియని జగన్

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): జగన్ సభాధ్యక్షుడు, సభ నాయకుడు, ప్రతిపక్షానికి తేడా తెలియదని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు గురువారం ఒక ప్రకటనలో విమర్శించారు. సైకో జగన్‌తో ఇన్ని బ్బందులుంటే వైసీపీ నాయకులు మాట్లాడడం పిల్లల వ్యవహారం బాధ్యతలతో వ్యవహరిస్తున్నారన్నారు. జగన్ పిచ్చి పరాకాష్టకు చేరిన తర్వాతే ఏపీ ప్రజలు జగన్‌ను 11 సీట్లకు పరిమితం చేసి మూలన కూర్చోబెట్టారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఐన్‌స్టైన్లను రాసివ్వండి, కట్టిన నిర్మాణాలు పగలగొడతాం, రాష్ట్రానికి రాజధాని లేకుండా చేస్తాం అని జగన్ మాట్లాడుతున్నారంటే పిచ్చి బాగా ముదిరినట్టేనన్నారు.

సృష్టి పోస్టర్ల ఆవిష్కరణ

గుంటూరు(తూర్పు), సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): ఈనెల 17న అమరావతిలో ప్రధాని మోదీ జన్మదినం పురస్కరించుకుని జరగనున్న సృష్టి పేరుతో చేస్తున్న విశ్వకర్మ జయంతి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను లాంఛనంగా, జిల్లా కార్యాలయంలో బీజేపీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు పీవీసీ మాధవ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి శ్రీనివాస్ నేతృత్వంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. ● ఈ నెల 17న అమరావతిలో జరిగే విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవాలను జయప్రదం చేయాలని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు పావులూరు హనుమంతరావు కోరారు. స్థానిక అరండల్‌పేటలో గురువారం ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు తుల్లిమల్లి రామకృష్ణ యాదవ్, కౌండి కారి చిన్నప్ప పట్నాయక్, అంగలకుదురు సునీల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హాస్టల్ నుంచి సీఏ విద్యార్థి పరార్



తలారి సాకేత్

గుంటూరు: స్థానిక అరండల్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బ్రాడీపేటలోగల ఓ కళాశాల హాస్టల్ నుంచి తలారి సాకేత్(20) అనే సీఏ విద్యార్థి పరారయ్యాడు. సాకేత్ హాస్టల్‌లో ఉంటూ సీఏ ఫౌండేషన్ కోర్సు చదువుతున్నాడు. ఈ నెల 10న సాయంత్రం 4 గంటల సమయంలో హాస్టల్ గోడ దూకి పారిపోయాడు. ఎవరికీ తెలియకుండా వెళ్లిపోయాడు. అందుకు కారణం తెలియరాలేదు. వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చారు. హాస్టల్ ఏవో తిరుమలశెట్టి శివయ్య ఫిర్యాదుమేరకు అరండల్‌పేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సాకేత్ ఆచూకీ తెలిసిన వారు అరండల్‌పేట స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రోజాలత తెలిపారు.



పూర్వ వీసీలను సత్కరిస్తున్న వీసీ గంగాధరరావు, రిజిస్ట్రార్ సింహాచలం, రెక్టార్ రత్న షీలామణి తదితరులు

నైపుణ్యాల పెంపుతో.. పోటీ ప్రపంచంలో రాణించాలి

● ఏఎన్‌యూ 49వ వ్యవస్థాపక దినోత్సవంలో వీసీ ఆచార్య గంగాధరరావు ● ఘనంగా స్వర్ణోత్సవాలు ప్రారంభం

ఏఎన్‌యూ, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి):సాంకేతిక నైపుణ్యాలతోనే విద్యార్థులకు అభివృద్ధి అని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య గంగాధరరావు పేర్కొన్నారు. ఏఎన్‌యూ 49వ వ్యవస్థాపక దినోత్సవం వర్సిటీలోని డైక్‌మెన్ ఆడిటోరియంలో గురువారం ఘనంగా జ రిగింది. తొలుత ఆచార్య నాగార్జునుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్ణోత్సవాలను ప్రారంభించారు. మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభకు రెక్టార్ రత్న షీలామణి అధ్య క్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వర్సిటీ వీసీ ఆచార్య గంగాధరరావు మాట్లాడుతూ విశ్వ విద్యాలయంలో అధ్యాపక పోస్టుల భర్తీ చేయాలని ప్రభుత్వానికి లేఖ రాస్తామన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే సాంకేతిక నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా దేశ ప్రగతికి ప్రయోజనం కలుగుతుందన్నారు. అమరావతి ప్రాంతంలో ఉన్న ప్రైవేటు యూనివర్సిటీలకు దీటుగా ఏఎన్‌యూ ప్రణాళికలు రూపొందించినట్లు పేర్కొన్నారు. రెక్టార్ ఆచార్య రత్న షీలామణి మాట్లాడుతూ ఏడాది కాలం పాటు స్వర్ణోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణోత్సవాల లోగో ప్రత్యేకతను వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం మాట్లాడుతూ పూర్వ ఉప కులపతుల దూర దృష్టి విశ్వవిద్యాలయ అభివృద్ధికి దోహద పడిందన్నారు. ఏడాది పాటు నిర్వహించే వేడుకలకు తగు సూచనలు, సలహాలు ఇవ్వాలని పూర్వ ఉప కులపతులను కోరారు. అనంతరం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉప కులపతులుగా విశిష్ట సేవలు అందించిన ప్రొఫెసర్ డి.రామకోటయ్య, ప్రొఫెసర్ సీవీ రాఘవులు, ప్రొఫెసర్ ఎల్. వేణుగోపాల్ రెడ్డి, ప్రొఫెసర్ వి. బాల మోహన్‌దాస్, ప్రొఫెసర్ వై.ఆర్.హరగోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్ ఎ. రాజేంద్రప్రసాద్‌ను ఘనంగా సత్కరించారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ అధ్యాపక అవార్డులు పొందిన ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి, ప్రొఫెసర్ పీపీఎస్ పాల్ కుమార్, ప్రొఫెసర్ వి.దివ్య తేజోమూర్తి, ప్రొఫెసర్ రమేష్ రాజు, డాక్టర్ పి.సుధాకర్‌ను కూడా ఘనంగా సత్కరించారు. వేడుకల సందర్భంగా నిర్వహించిన జానపద, కూచిపూడి నృత్యాలు, విద్యార్థుల గేయాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాళ్లు ఆచార్య వీరయ్య, ఆచార్య సురేష్ కుమార్, ప్రొఫెసర్ లింగరాజు, ప్రొఫెసర్ ప్రమీల రాణి, ప్రొఫెసర్ పాల్ కుమార్, పాలకమండలి సభ్యులు ప్రొఫెసర్ సుమంత్ కుమార్, ప్రొఫెసర్ జగదీష్‌నాయక్, ఓఎస్డీ ఆచార్య రవికుమార్, సీడీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ వెంకటేశ్వర్లు, రూసా డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్, డీన్ ఆచార్య వి రవికుమార్. సీడీఈ పరీక్షలు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్, యూజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎన్వీ కృష్ణారావు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.



మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పూర్వ ఉపకులపతులు

తస్సదియ్యా.. రోశయ్యా

- వయస్సు మీద పడనివ్వని 82 ఏళ్ల వృద్ధ రైతు
- 75 సెంట్లలో ప్రకృతి వ్యవసాయం.. అందులోనే ఆదాయం
- కుర్రాడిలా కొబ్బరి చెట్లెక్కి.. నెలకు రూ.20 వేల సంపాదన
- మోడల్ సాగుతో లాభాల పంటలు..
- ఆదర్శం.. అత్తోట రైతు జీవన విధానం





ఎనిమిది పదుల వయసు దాటిన వృద్ధుడు కొబ్బరి చెట్టును అవలీలగా ఎక్కి.. కాయలు కోస్తాడు అంటే నమ్మగలమా?!. ఇప్పటికీ సైకిల్‌ను సులువుగా తొక్కేస్తాడు అంటే విశ్వసిస్తామా? పొద్దు పొడవగానే దొడ్లో పశువుల పాలు పితుకుతాడు. అక్కడి నుంచి సైకిల్‌పై వెళ్లి పొలంలో పొద్దు పోయే దాక పనులు చేస్తాడు. ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) కార్యక్రమంలో భాగంగా 75 సెంట్ల భూమిలో ఐదు లేయర్ మోడల్ (5 అంతస్థుల నమూనా) ను అమలు చేస్తున్న రైతు నామని రోశయ్య.. వ్యవసాయ క్షేత్రం గురించి తెలుసుకొందాం.

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లా కొల్లిపర మండలం.. అత్తోట గ్రామానికి చెందిన రైతు రోశయ్య.. కొబ్బరి, నిమ్మ, బొప్పాయి, అరటి, జామ, పసుపు, మామిడి, పూలు మొక్కలు, పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ఇలా మొత్తం 52 రకాల పంటలు పండిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన ఉత్పత్తులను గ్రామంలోనే విక్రయిస్తూ.. నిత్యం ఆదాయం పొందుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

రోశయ్యకు ఇద్దరు సంతానం. మొత్తం నాలుగు ఎకరాల సాగు భూమి ఉంది. ఇది నల్ల రకం నేల. ఎక్కువగా వరి సాగుచేస్తారు. చిన్న నాటి నుంచి వ్యవసాయ పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు.మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో.. పురుగు మందులు, ఎరువులతో పెట్టుబడి పెరిగిపోయింది. దీంతో ఆయన నష్టాలను చవి చూశారు. పిల్లలకు భూమిని పంచిపెట్టి తన భాగానికి వచ్చిన 75 సెంట్లలో ప్రస్తుతం వ్యవసాయం చేస్తున్నారు.

పాలేకర్ శిక్షణతో మార్పు

పద్మశ్రీ అవార్డు గ్రహీత సుభాష్ పాలేకర్‌తో రాష్ట్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. గ్రామం నుంచి వ్యవసాయంతో మంచి అనుబంధం కలిగిన రోశయ్యని శిక్షణకు పంపించారు. ఆ రోజు నుంచి ఏపీ సీఎన్ఎఫ్ రూపొందించిన విధానాలను ఆయన అమలు చేశారు. 2016లో రైతు సాధికార సంస్థ (ఆర్‌వైఎస్ఎస్) ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్ విజయ కుమార్ రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఆర్‌వైఎస్ఎస్ ఆవిష్కరణలో భాగంగా రూపొందించిన 5 లేయర్ మోడల్ విధానాన్ని రోశయ్య 75 సెంట్లలో సాగు చేస్తున్నారు. రెండు ఆవులను పెంచుకున్నారు. ఆవు మూత్రం, పేడను వేరు చేసి ఘన, ద్రవ జీవామృతం తయారు చేసి.. పొలంలో వినియోగిస్తు న్నారు.



తేనె టీగల పెంపకం

నిత్యం ఆదాయం

రోశయ్యకు మొదట్లో పొలం మీద వచ్చే ఆదాయం తగ్గిపోయింది. అదనపు ఆదాయం కోసం 75 సెంట్ల చుట్టూ 40కి పైగా కొబ్బరి మొక్కలు పెంచారు. కొబ్బరి కాయల ద్వారా కొంత ఆదాయం పొందేవారు. 2016లో తర్వాత ప్రకృతి వ్యవ సాయం ఆవిష్కరణ లో భాగంగా రూపొందించిన ఐదు లేయర్స్ మోడల్ విధానం ప్రారంభించారు. ఈ నమూనాలో 50 రకాల మొక్కలను నాటారు. బొప్పాయి, అరటి, మామిడి, పైనాపిల్, అంజీర, అరెంజ్, పనస, నిమ్మ, నేరేడు, డ్రాగన్, రామ, సీతాఫలం, మునగ, యాలకులు, కంద, పసుపు, మునగ, జామ, సపోటా, పండ్లతో పాటు పూల మొక్కలను సాగు చేశారు. అశ్వగంధా ఆయుర్వేద మొక్కలు కూడా పెంచారు. పండిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను గ్రామంలోనే విక్రయిస్తూ నెలకు రూ. 20 వేల దాక ఆదాయం పొందుతున్నారు.

నేటికీ కొబ్బరి చెట్లు ఎక్కి..

ఎనిమిది పదుల రెండేళ్ల వయసులోనూ రోశయ్య శరీరం పట్టుతప్ప లేదు. ఇప్పటికీ కొబ్బరి చెట్టును సునాయాసంగా ఎక్కేస్తారు. రోజుకి మూడు చెట్ల కొబ్బరి కాయలు కోసి వాటిని గ్రామంలో విక్రయిస్తున్నారు. నిమ్మకాయలు, బొప్పాయి తదితర పండ్లనూ.. విక్రయిస్తారు. నేటికి ఎంతో ఆరోగ్యంగా ఉన్నారు. తోటలోని పంట ఉత్పతులను ఇంటిల్లిపాది తీసుకుం టారు. వయసు మీదపడుతున్నా కూడా తన పనులు చేసుకుంటూనే వ్యవసాయం చేయడంతో గ్రామంలో అందరికీ మార్గదర్శిగా నిలుస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని అర్థం చేసుకోవాలి

- రైతు నామని రోశయ్య

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రతి రైతు అర్థం చేసుకోవాలి. అప్పుడే వ్యవసాయంలో మార్పులు వస్తాయి. తక్కువ పెట్టుబడి.. ఆరోగ్యకరమైన ఉత్పత్తులతో ఆదాయం లభిస్తుంది. నేలలో చాలా మార్పులు చోటుచేసుకోవడం గమనించాను. ప్రకృతి వ్యవసాయం వచ్చాక వ్యవసాయ విధానాల్లో చాలా మార్పులు వచ్చాయి. నేల ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం మెరుగుపడింది. నా చుట్టు పక్కల ఉన్న రైతులను మార్చాలని ప్రయత్నిస్తున్నా. కొందరు త్వరగా నమ్మరు. అయినా నా ప్రయత్నం మానుకోలేదు. ఇది ప్రపంచానికి అవసరం.



మూడు జిల్లాలకు నూతన కలెక్టర్లు

(5వ పేజీ తరువాయి)

పాటు ఇతర జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మా ట్లాడారు. అన్నింటికీ నిబంధనలు అని పోకుండా మానవీయ కోణంలో పనిచేయాలని చంద్రబాబు సూచించారు. ఫేక్ ప్రచారాలు పెనుసవాల్‌గా మారాయని, వాటిపై రియల్‌టైంలో స్పందించాలని తెలిపారు. సీఎం అంటే కామన్ మ్యాన్ అని తాను చెబుతున్నానని, కలెక్టర్లు కూడా అదే పాటించాలన్నారు. తన ఆలోచనలు, అంచనాలను అందుకుని ఉత్తమ పనితీరు చూపాలన్నారు. ప్రభుత్వ విజయా ల్లో కలెక్టర్లదే కీలకపాత్ర అని స్పష్టం చేశారు. 360 డిగ్రీల్లో మీ పని తీరు పరిశీలించిన తర్వాతనే కలెక్టర్‌గా అవకాశం కల్పించామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ నిత్యం వారితోనే మమేకం కావాలన్నారు. ప్రజలు తమ ప్రభుత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, వాటిని నెరవేర్చాల్సిన బాధ్యత కలెక్టర్లదేనన్నారు. ప్రజల జీవితాల్లో మార్పు లు తీసుకురావడానికి ఇదొక మంచి అవకాశమని తెలిపారు. కిందిస్థాయి అధికారుల్లో కూడా స్ఫూర్తిని నింపాలని సూచించారు. ఎమ్మెల్యేలకు తగిన గౌర వం ఇచ్చి వారు చెప్పే పనుల్లో మంచి, చెడు చూసి ప్రజలకు ఉపయోగపడేవి చేయాలన్నారు.

ప్రకాశం నుంచి గుంటూరుకు..

గుంటూరు జిల్లా కలెక్టర్‌గా తమీమ్‌అన్సారియా నియమితులయ్యారు. నాగలక్ష్మిని మార్చి ఆ స్థానంలో ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా ఉన్న తమీమ్ అన్సారియాను ప్రభుత్వం నియమించింది. తమిళనాడు రాష్ట్రానికి చెందిన అన్సారియా 2015 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. ఆమె కంప్యూటర్ సైన్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. న్యూఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుంచి ఎంఏ(పబ్లిక్ మేనేజ్‌మెంట్) చేశారు. 26 ఏళ్ల వయస్సులోనే 314వ ర్యాంకు సాధించి ఐఏఎస్‌కు ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం 2021లో శ్రీశైలం ప్రాజెక్టు, రాయలసీమ రీజియన్ ఎంఐజీ హౌసింగ్ ప్రాజెక్టులకు స్పెషల్ కలెక్టర్‌గా తొలి పోస్టింగ్ లభించింది. ఆ తర్వాత 2022లో శ్రీశైలం ప్రాజెక్టు అధికారి, ఆదోని ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమ్ స్పెషల్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2022 ఏప్రిల్ నుంచి 2023 ఏప్రిల్ వరకు అన్నమయ్య జేసీగా విధులు నిర్వహించారు. మ్యాటర్నిటీ, చైల్డ్‌కేర్ సెలవుల అనంతరం 2024లో శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పోస్టింగ్ లభించింది. గత ఏడాది ఎన్నికల అనంతరం జరిగిన బదిలీల్లో అన్సారియా సామర్థ్యాన్ని గుర్తించిన సీఎం చంద్రబాబు ప్రకాశం జిల్లా కలెక్టర్‌గా నియమించారు. అప్పటి నుంచి ఆమె ప్రకాశం కలెక్టర్‌గా కొనసాగారు.

బాపట్ల కలెక్టరు.. డాక్టర్

బాపట్ల జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ వాసుదేవవినోద్‌కుమార్ నియమితులయ్యారు. ప్రస్తుత కలెక్టర్ వెంకటమురళిని ప్రభుత్వం బదిలీ చేసింది. నూతనంగా జిల్లా పగ్గాలు చేపట్టనున్న వినోద్‌కుమార్ 2015 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందినవారు. కర్ణాటకలోని హోసపేట ఈయన స్వస్థలం. వినోద్ స్కూలింగ్ మొత్తం శివమొగ్గ, దావణగెరెలో సాగగా, బెంగళూరు వైద్య కళాశాలలో 2014లో ఎంబీబీఎస్ పూర్తి చేశారు. అదే ఏడాది యూపీఎస్సీ పరీక్షల్లో ఐఏఎస్‌గా అర్హత సాధించారు. అనంతపురం జిల్లాలో ట్రైనీ కలెక్టర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన తర్వాత రంపచోడవరం సబ్‌కలెక్టర్‌గా, పార్వతీపురం ఐటీడీఏ పీవోగా విధులు నిర్వహించారు. నెల్లూరు జిల్లా జేసీ, ఏపీ ఆరోగ్య పీడీతో పాటు కమిషనర్‌గా, రాష్ట్ర వైద్య విద్య డైరెక్టర్‌గా సేవలందించారు. గతేడాది ఎన్నికలకు ముందు ఈసీ చేపట్టిన బదిలీల్లో డాక్టర్ వినోద్‌కుమార్‌ను అనంతపురం కలెక్టర్‌గా నియమితులు కాగా కూటమి ప్రభుత్వం ఆయనను కొనసాగించింది. తాజా బదిలీల్లో ఆయనను బాపట్ల జిల్లాకు నియమితులయ్యారు. గతేడాది జూలై 5న బాపట్ల కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటమురళి 14 నెలలు బాధ్యతలు నిర్వహించారు.

తొలి మహిళా కలెక్టర్‌గా.. శుక్లా

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబును బదిలీ చేసిన ప్రభుత్వం ఆ స్థానంలో కృతికాశుక్లాను నియమించింది. కాగా జిల్లా ఏర్పడిన 2 ఏళ్ల ఐదు నెలల్లో శుక్లా నాలుగో కలెక్టర్‌గా రానున్నారు. 2024 జూలై 2న నియమితులైన అరుణ్‌బాబు గురువారం బదిలీ అయ్యారు. ఇంటర్మీడియట్ విద్యా మండలి డైరెక్టర్‌గా పనిచేస్తున్న కృతికాశుక్లా పల్నాడు జిల్లాలో తొలి మహిళా కలెక్టర్‌గా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. కృతికా జమ్మూకశ్మీర్ కేడర్ 2013 ఐఏఎస్ అధికారి. ఆమె ఏపీలో వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. కాకినాడ జిల్లా కలెక్టర్‌గా, వయోజన విద్య డైరెక్టర్, ఏపీడబ్ల్యూసీఎఫ్‌సీ మేనేజింగ్ డైరెక్టర్, ఉమెన్ డెవలప్‌మెంట్ చైల్డ్ వెల్ఫేర్ డైరెక్టర్, జువైనల్ వెల్ఫేర్ ఎండీ, ఎయిడెడ్ సీనియర్ సిటిజన్ అసిస్టెంట్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా, విశాఖ అసిస్టెంట్ కలెక్టర్, మదనపల్లి సబ్‌కలెక్టర్, కృష్ణా, గుంటూరు జిల్లాలకు జేసీగా ఆమె విధులు నిర్వహించారు. గత ప్రభుత్వం హయాంలో రూపొందించిన దిశకు ప్రత్యేక అధికారిగా ఆమె పనిచేశారు. కృతికా భర్త హిమాన్షుశుక్లా కూడా ఐఏఎస్ అధికారి. ప్రస్తుత బదిలీల్లో ఆయన నెల్లూరు కలెక్టర్‌గా నియమితులయ్యారు.

తురకపాలెం మరణాలపై..
కొనసాగుతున్న అధ్యయనం: కలెక్టర్

గుంటూరు మెడికల్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తురకపాలెంలో అసాధారణ మరణాలపై అధ్యయనం కొనసాగుతోందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. తురక పాలెంలో ఇప్పటి వరకు నిర్వహించిన రక్త నమూనా పరీక్షల్లో ఇద్దరికి మాత్రమే మెలియాయిడోసిస్ జ్వరాలకు కారణమయ్యే బర్ఖల్‌దేరియా సూడోమల్లీ బ్యాక్టీరియాను గుర్తించినట్లు వెల్లడించారు. మట్టి నమునా పరీక్షల నివేదిక ఇంకా రావాల్సి ఉందన్నారు. మట్టిలో కూడా ఈ బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉందని ఆమె తెలిపారు. తురకపాలెంలో గత 15 ఏళ్లల్లో ఏటా సగటున 21 నుంచి 22 మరణాలు సంభవించినట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ పనులకు వెళ్లినప్పుడు చర్మంపై పగుళ్లు ఉన్న వారికి ఈ బ్యాక్టీరియా శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విధంగా కూడా కొంత మందికి మెలియాయోడోసిస్ జ్వరాలు వస్తు న్నాయని భావిస్తున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి వివరించారు. తురకపాలెంలో ఆర్ఎంపీ వైద్యుడిపై పలు ఫిర్యాదులు తమకు అందా యని, వీటిపై విచారణ జరిపిస్తున్నట్లు పేర్కొన్నారు.


బాధ్యులపై చర్యలు : కమిషనర్ వీరపాండియన్

తురకపాలెం ఘటనపై నివేదిక అందిన తర్వాత సంబంధిత వైద్య ఆరోగ్యశాఖ బాధ్యులపై తప్పనిసరిగా క్రమశిక్షణ చర్యలు తీసుకుంటా మని రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ వెల్లడించారు.మంగళగిరి ఏపీఐఐసీ టవర్స్‌లోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. 'తురకపాలెంలోని మరణాల నమోదులో క్షేత్రస్థాయి సిబ్బంది నుంచి జిల్లాస్థాయి అధికారుల వరకు అలక్ష్యం జరిగింది. జిల్లా నుంచి రాష్ట్ర పర్యవేక్షణ అధికారులకు సమాచారం అందలేదు. శాఖపరమైన విచారణ నివేదిక అందిన వెంట నే బాధ్యులపై చర్యలు ఉంటాయి." అని వీర పాండియన్ స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధుల కారణాలు, సమస్యాత్మక ప్రాంతాల గురించి సి బ్బంది, అధికారులకు తెలుసని.. సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదు? అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆన్‌లైన్‌లోనే భూమి శిస్తు చెల్లింపు

● రసీదు విధానానికి స్వస్తి ● రైతుల్లో కొరవడిన అవగాహన

పిడుగురాళ్ల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు గ్రామాల్లో కరణాలు, మునుసుబులు వ్యవస్థ ఉండేది. ప్రతి రైతు నుంచి ప్రభుత్వం నిర్ణయించిన భూమిశిస్తును గ్రామ కరణాలు, మునుసుబులు వసూలు చేస్తుండేవారు. కొన్నేళ్ల తర్వాత శిస్తు రసీదు కనిపించకుండా పోతే.. ఇప్పటి దాకా వున్న భూమి శిస్తు బకాయి మొత్తం చెల్లించాల్సిందేనంటూ వసూలు చేసే వారు. తెలుగుదేశం పార్టీ 1983లో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆంధ్రాలో కరణాలు, మునుసు బులు తెలంగాణలో పట్వారి వ్యవస్థలను రద్దుచేసి మండల వ్యవస్థను అమలులోకి తీసుకొచ్చారు. అప్పటి నుంచి కూడా 2019 వరకు పాత విధానంలోనే భూమి శిస్తు వసూలు చేసేవారు. మొద ట్లో ఎకరా మెట్టకు రూ.35, మాగాణికి రూ.70 ఆ తరువాత మాగా ణికి రూ.50, మెట్టకు రూ.50.. తర్వాత క్రమంలో ఏ భూమికైనా ఎకరాకు రూ.200 శిస్తును ప్రభుత్వం శించింది.



కంది పంట సాగు

రసీదు కనిపించకుంటే మళ్లీ మొదటికే..

గతంలో రైతు శిస్తులోని కొంత.. లేదా పూర్తిగా చెల్లించినా రసీదు అప్పటి కరణాలు, మునుసుబులు, ఆ తర్వాత వీఆర్‌ఓలు ఇస్తుండేవారు. రెండేళ్లకు మళ్లీ శిస్తు చెల్లించాల్సి వచ్చినప్పుడు పాత రసీదులు చూసి మిగిలిన శిస్తు చెల్లించుకుంటూ ఉండేవారు. ఒకవేళ పాత రసీదు కనిపించకుండా పోతే మొత్తం నగదును శిస్తు రూపంలో చెల్లించేదాక రైతులపై ఒత్తిడి తీసుకొచ్చేవారు. ఈ క్రమంలో 2019లో రైతులకు మేలు కలిగించేలా చంద్రబాబు నాయుడు రెండు ప్రయోజనాలను అందుబాటులోకి తీసుకొచ్చారు.

అంతా ఆన్‌లైన్..

భూమి ఒకరి పేరు నుంచి మరొకరి పేరుకు రిజిస్ట్రేషన్ జరిగిన తర్వాత కొద్ది రోజుల్లోనే ఆటోమేటిక్ మ్యుటేషన్ జరిగే విధంగా నూతన విధానానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు.. శ్రీకారం చుట్టారు. దీనివల్ల రైతులు తమ వివరాలు భూ రికార్డులో నమోదు చేసుకునేందుకు రెవెన్యూ అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా పోయింది.

పాత విధానంలో శిస్తు చెల్లింపులో కొందరు అధికారులు సొంత రసీదులు రైతులకు అందించడంతో ప్రభుత్వ ఖజానాకు పడే గండి పడేది. దీంతో భూమి శిస్తు విధానాన్ని ఆన్‌లైన్ చేశారు. రైతు ఖాతా నంబరును ఓపెన్ చేస్తే.. భూమి మొత్తం విస్తీర్ణం, శిస్తు చెల్లింపుల వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు కనిపిస్తుం టాయి. పట్టణాల్లో ఆస్తి పన్ను చెల్లింపు విధానం మాదిరిగా రైతులు సంబంధిత సచివాలయాలు, మీ-సేవ, సెల్ ఫోన్ ద్వారా కూడా భూమిశిస్తు ప్రభుత్వానికి చెల్లించవచ్చు. చెల్లించిన తర్వాత బకాయి వివరాలు కూడా స్పష్టంగా కనిపిస్తాయి. దీంతో ఆన్‌లైన్‌లో చెల్లించిన రసీదు పొరపాటున కనిపించకుండా పోయినప్పటికీ రైతుకు ఇబ్బంది లేదు. ఖాతా నంబరు ఓపెన్ చేస్తే ఇంకెంత భూమిశిస్తు చెల్లించాలో ఆన్‌లైన్‌లో పూర్తిగా కనిపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

రైతుల్లో తగ్గిన అవగాహన

భూమి శిస్తు ఆన్‌లైన్‌లో చెల్లించే విధానంపై రెవెన్యూ అధికారులు రైతులకు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారన్న విమర్శలు వస్తున్నాయి. ఇంకా కొందరు రైతులు భూమి శిస్తు చెల్లించుకునేందుకు వీఆర్‌ఓలు తమ వద్దకు రాలేదేమిటని.. ఇంకా వసూళ్లు మొదలు పెట్టలేదేమోనన్న సందేహంతో నాలుగైదేళ్లుగా భూమి శిస్తు చెల్లింపులు చేయడం లేదు. రెవెన్యూ అధికారులు రైతులకు కొత్త విధానంపై అవగాహన కల్పిస్తే.. ప్రభుత్వానికి ఆదాయంతో పాటు రైతుకు ఎంతో ప్రయోజనం చేకూరుతుంది.

22 ఆలయాలకు
పాలక మండళ్ల నియామకం

ఉత్తర్వులు జారీ చేసిన దేవదాయ శాఖ

గుంటూరు కార్పొరేషన్, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): గుంటూరు జిల్లాలో ఖాళీగా ఉన్న 22 ఆలయాలకు పాలక మండళ్లను నియమిస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేసినట్లు గురువారం ఆ శాఖ జిల్లా అధికారి గ్రంధి మాధవి పేర్కొన్నారు.

ప్రత్తిపాడులోని దండేశ్వరస్వామి దేవస్థానం, వేణుగోపాలస్వామి దేవస్థానం, బాపతు చెన్నారెడ్డి సత్రం, కాకుమానులోని చెన్నకేశవ స్వామి దేవస్థానం, కట్టెంపూడిలో నాగేంద్ర స్వామి పుట్ట, నిడమర్రులో మల్లేశ్వరస్వామి దేవస్థానం, ఆంజనేయస్వామి దేవస్థానం, కురగల్లులో గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం, ములుకుదురులో రామలింగేశ్వర స్వామి దేవస్థానం, కొమ్మూరులో అగస్తేశ్వర స్వామి దేవస్థానం, నూతక్కిలో వరద వేణుగోపాల స్వామి దేవస్థానం, గుంటూరు సౌత్ర సెంటర్‌లోని సీతారామ సేవ మండలి, విశదలలోని శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానం, తాడేపల్లిలోని విశ్వేశ్వరస్వామి దేవస్థానం, వంగీపురంలోని అగస్తేశ్వర స్వామి దేవస్థానం, బేతపూడిలోని సోమేశ్వర స్వామి దేవస్థానం, చేబ్రోలులో నాగేశ్వర స్వామి, సీతానగర్‌లో సోమేశ్వర స్వామి దేవస్థానం, గుంటూరు రైలుపేటలోని ఇంకొల్లు మురహరి సత్రం, ఎర్రబాలెంలోని విశ్వేశ్వర స్వామి దేవస్థానం, కొండమూడిలోని జనార్దన స్వామి దేవస్థానానికి పాలక మండలి నియామకం చేపడుతూ ఉత్తర్వులు వచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికపై ఉత్కంఠ

● 29తో ముగియనున్న కార్యవర్గం గడువు
● అధ్యక్ష బరిలో నిలుస్తానంటోన్న బాలకృష్ణ

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): జిల్లాలో వ్యాపార వర్గాలకు ప్రతిష్ఠాత్మకమైన ది ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యవర్గం ఎన్నికపై ఈ దఫా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత కార్యవర్గం గడువు ఈ నెల 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నిక ఏకగ్రీవమా లేక అనివార్యమా అనే ప్రచారం జోరందుకుంది. చాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా అధ్యక్షుడిగా మూడు దశాబ్దాలకు పైగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆతుకూరి ఆంజనేయులు ప్రస్తుతం చాంబర్‌కు శాశ్వత గౌరవాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. కార్యవర్గం గడువు ఏడాది పాటు ఉంటుంది. ఇప్పటి వరకు.. పదవీ కాలం ముగిసేలోపు సర్వసభ్య సమావేశం నిర్వహించి, బరిలో ఎవరూ నిలవకపోతే ఏకగ్రీవం జరిగేది. అయితే గతేడాదిలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష అభ్యర్థిగా రంగా బాలకృష్ణ బరిలో నిలవడంతో ఎన్నికలు అనివార్య మయ్యాయి. ఈ సమయంలో అధ్యక్ష అభ్యర్థిగా మాజీ కార్పొరేటర్ యేల్చూరి వెంకటేశ్వర్లు ప్యానల్, రంగా బాలకృష్ణ ప్యానల్ ఎన్నికల బరిలో నిలవగా యేల్చూరి ప్యానల్ విజయం సాధించింది. రంగా బాలకృష్ణ ఈ దఫా కూడా అధ్యక్ష పదవికి ఎన్నికల బరిలో నిలుస్తానని చెప్పినట్లు చాంబర్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే మరోసారి ఎన్నికలు తప్పవని చెబుతున్నారు.

గుంటూరు రూరల్ వార్తలు

◆ మంగళగిరి ◆ తాడికొండ ◆ ప్రత్తిపాడు

రాజధాని రైతు సమన్వయ కమిటీ సమావేశం

తుళ్లూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి రైతు సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం గురువారు సాయంత్రం తుళ్లూరులోని ఓ కళ్యాణ మండపంలో జరిగింది. గతంలో మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్ వద్ద సమస్యలు చెప్పటం జరిగిందని అందులో రెండిటిని మాత్రమే పరిష్కరించారని సమావేశంలో సమన్వయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై తగిన విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. 14 సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రైతుల లే అవుట్‌లో సరిహద్దులు తేల్చటం, విజయవాడకు సీడ్ యాక్సెస్ రోడ్డు పొడిగించాలని జేఏసీ నేతలు కోరారు. ఈ సమావేశంలో రైతు జేఏసీ సమన్వయ కమిటీ సభ్యులు ధనేకుల రామారావు, గొర్నేని స్వరాజ్యరావు, అనుమోలు గణేష్, కొండెపాటి బుజ్జి, జొన్నలగడ్డ కిరణ్, ఆలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'పరిశ్రమలపై విద్యుత్ అధికారుల తీరు గర్హనీయం'

మంగళగిరి, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజధాని ప్రాంతమైన మంగళగిరిలో చిన్న తరహా పరిశ్రమలపై విద్యుత్ అధికారుల దుందుడుకు చర్యలు గర్హనీయమని ఎర్రబాలెం ఇండస్ట్రియల్ పార్క్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.రామరాజు పేర్కొన్నారు. మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామంలోని పారిశ్రామికవాడలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చిన్న పరిశ్రమల పట్ల విద్యుత్ శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశ్రామికవాడలోని ఒక్కో పరిశ్రమ నెల నెలా రూ.లక్షల్లో విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నాయని చెప్పారు. విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు రెండు రోజులు అదనపు సమయం కావాలని విజ్ఞప్తి చేసినప్పటికీ లెక్కచేయకుండా బుధవారం సాయంత్రం ఇండస్ట్రియల్ ఏరియాలో మూడు చిన్న పరిశ్రమలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం బాధాకరమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నవ్యాంధ్ర ప్లాస్టిక్ మానుఫాక్చరర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.కోటేశ్వరరావు, అసోసియేషన్ ప్రతినిధులు రావెల శ్రీనివాసరావు, సీతారామ శర్మ, కృష్ణారెడ్డి, మనీష్ మునిరెడ్డి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

● దుగ్గిరాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్నం భోజన నిర్వహణకు అవసరమైన భోజనం సిద్ధం చేశాక వడ్డించే పలు రకాలు రూ.10వేల విలువైన పాత్రలను 2022-23 బ్యాచ్‌పూర్వ విద్యార్థి గురువారం అందించినట్లు హెచ్‌ఎం బీవీ కృష్ణారావు తెలిపారు.

● మంగళగిరి: పట్టణంలోని 7, 27 వార్డులతోపాటు ఆత్మకూరు గ్రామంలో స్థానిక ప్రజల అభ్యర్థన మేరకు సిమెంటు బల్లలను ఏర్పాటు చేశారు. పట్టణ, గ్రామీణ వాసుల విన్నపాన్ని పరిగణనలోకి తీసుకొని మంత్రి నారా లోకేశ్ సహకారంతో ఈ బల్లలను ఏర్పాటు చేశారు. 27వ వార్డులో నాలుగు, 7వ వార్డులో నాలుగు, ఆత్మకూరు గ్రామంలో రెండు సిమెంటు బల్లలను ఏర్పాటు చేయించారు.

● మంగళగిరి: మంగళగిరి మండలం ఎర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు దానబోయిన రామారావు (58) బుధవారం గుండెపోటుతో మృతిచెందారు. ఆయనకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్, పలువురు రామారావుకు నివాళులు అర్పించారు.

● మంగళగిరి సిటీ: పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో అక్టోబరు 6, 7 తేదీల్లో జరుగనున్న ఏపీ చేనేత కార్మిక సంఘం 11వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ పిలుపునిచ్చారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను పాతమంగళగిరిలో గురువారం ఆవిష్కరించారు.

● తాడేపల్లి టౌన్: తాడేపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్‌ఈ)కు గ్రామానికి చెందిన జె.అనూషాదేవి రూ.15వేల విలువ చేసే ఐరన్ బీరువాను గురువారం పాఠశాలకు బహూకరించారు. ఈ సందర్భంగా అనూషాదేవిని పాఠశాల హెచ్‌ఎం బట్టి సుధాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

● మంగళగిరి సిటీ: మంగళగిరిలోని ఏపీ ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం జరిగాయి. వర్సిటీ ఉపకులపతి డాక్టర్ సతీశ్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్‌ఆర్‌ఎం రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● తాడికొండ: బాలికలకు బాల్య వివాహాలు చేయటం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కృష్ణకుమారి పేర్కొన్నారు. గురువారం తాడికొండలోని ఎంపీయూపీ నార్త్ స్కూల్‌లో మిషన్‌శక్తి సంకల్ప కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో, బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ ప్రమీల, మహిళా పోలీస్ వాసవి, పాఠశాల ఉపాధ్యాయులు బీ.ఉమా మహేశ్వరరెడ్డి, అంగన్‌వాడీ టీచర్స్ ఎం.వీ.సుబ్బాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

● కాకుమాను: ప్రజల భాగస్వామ్యం తోనే స్వచ్ఛ రేటూరు సాధ్యమవుతుందని ఎంపీడీవో యుగకీర్తి అన్నారు. మండల పరిధిలోని రేటూరులో జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను గురువారం ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కార్యదర్శి శివ ప్రసాద్, పీఆర్ ఏఈ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

● కాకుమాను: మండల పరిధిలోని కొండపాటూరు, గరికపాడు, కోతివానిపాలెం గ్రామాలలో బోనస్ పంపిణీ చేశారు. కోతివానిపాలెంలో రూ. 25, 922, గరికపాడులో రూ.32,410, రూ .51,46 6లు, కొండపాటూరులో రూ.49,419 బోనస్ పంపిణీ చేశారు.

● కాకుమాను: కాకుమాను మండలంలో యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కాకుమాను జడ్పీటీసీ ముజావర్ షేక్ గుల్జార్ బేగం అన్నారు. గురువారం గుంటూరు జడ్పీ సమావేశ మందిరంలో జరిగిన స్థాయి సంఘ సమావేశంలో కాకుమాను జడ్పీటీసీ గుల్జార్‌బేగం మాట్లాడారు. పొన్నూరు వెళ్లే రహదారి అధ్వానంగా ఉందని సమావేశం దృష్టికి తీసుకువెళ్లారు.

అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బృందం పర్యటన



రాజధానిలో ఉద్యోగస్థుల ఇళ్ల టవర్ల ప్రాంతాలను పరిశీలిస్తున్న ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు బృందం

తుళ్లూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : ప్రజా రాజధాని అమరావతి నగర అభివృద్ధి, మౌలిక వసతుల ప్రాజెక్టు కింద అమలవుతున్న పర్యావరణ, సామాజిక రక్షణ కార్యకలాపాలను పరిశీలించేందుకు వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్ బృందం రెండు రోజుల పాటు రాజధానిలో పర్యటిస్తోంది. గురువారం తొలి రోజు బృందంలోని సభ్యులు మొదటగా గెజిటెడ్ అధికారుల టైప్ 1, 2 నివాస సముదాయాలు, నాన్ గెజిటెడ్ అధికారుల నివాస సముదాయాలు, ఈ-6 ట్రంక్ రోడ్, ఎల్పీఎస్ జోన్ 2ఏ, 1ఏ నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, ఆయా సైట్లలో పనిచేస్తున్న కార్మికులకు కాంట్రాక్టు సంస్థలు అందిస్తున్న మౌలిక వసతులను బృందం పరిశీలించి, సీఆర్‌డీఏ అధికారులు, ఆయా సంస్థల ప్రతినిధులకు పలు సూచనలు చేసింది. తరువాత అనంతవరంలో ట్రీ ట్రాన్స్‌ప్లాంటేషన్ నర్సరీ, తుళ్లూరులోని సీఆర్‌డీఏ స్కిల్ హబ్ ప్రాంగణం, ఎస్-9 ట్రంక్ రోడ్ పనులు, శాఖమూరు, నీరుకొండ రిజర్వాయర్ల వద్ద పర్యావరణ, సామాజిక రక్షణ చర్యలను బృందం పరిశీలించింది. అలాగే సీఆర్‌డీఏ స్కిల్ హబ్ ప్రాంగణం వద్ద పలువురు స్థానికులు, అక్కడ శిక్షణ పొందుతున్న విద్యార్థులతో బృందంలోని సభ్యులు మాట్లాడారు. అమరావతిలో పనులు జరుగుతున్న సైట్లలో సీఆర్‌డీఏ అధికారులు, పర్యావరణ, సామాజిక రక్షణ విభాగం, కార్మికుల ఆరోగ్య భద్రత విభాగం సిబ్బంది, పర్యావరణ, సామాజిక రక్షణకు, కార్మికుల ఆరోగ్య భద్రతకు అనుసరిస్తున్న ప్రమాణాలను వివరించారు. బృందంలోని ప్రతినిధులు ఆయా సైట్‌లలో నిర్మాణ పనుల పురోగతి, పర్యావరణ, సామాజిక రక్షణ ప్రమాణాలు అమలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

మూడు రెట్లు నష్టపరిహారం ఇవ్వండి

● ఆర్డీవోను కోరిన రైతులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరావు

ప్రత్తిపాడు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు ఛానల్ పొడిగింపులో భూములు కోల్పోయే రైతులు తమకు మూడు రెట్లు నష్టపరిహారం ఇవ్వాలంటూ ఆర్డీవో శ్రీనివాసరావును వేడుకున్నారు. ప్రత్తిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద గుంటూరు ఛానల్ పొడిగింపుకు సంబంధించి భూసేకరణ కోసం గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జీవో ప్రకారం ప్రభుత్వం రైతులకు పరిహారం ఇవ్వనుంది. అయితే రైతులు మార్కెట్ రేటు ఎక్కువగా ఉందని, దీని వలన తాము కొంత నష్టపోవాల్సి వస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా తమకున్న భూమిలో ఎంతో కొంత భూమి మిగులుతుందని, దీని వలన తమకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ఆ భూమిని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి తమకు పరిహారం ఇవ్వాలంటూ రైతులు వేడుకున్నారు. అయితే దీనిపై ఆలోచన చేసి పూర్తిగా భూమిని కొనుగోలు చేసే విధంగా చూస్తామన్నారు. అలాగే రైతులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత ఇతర రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక కార్యక్రమం



పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలిస్తున్న అధికారులు

ఫిరంగిపురం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్ర మైన ఫిరంగిపురంలో పారిశుధ్యం, తాగు నీటి పథకాల పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్దేశించుకొని రోజు వారి అమలు చేస్తున్నట్లు సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పంచాయతీ అధికారులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా సత్తెనపల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో పరిశుభ్ర మైన తాగు నీరు, మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. దోమలు వృద్ధి చెందితే డెంగ్యూ, చికెన్ గున్యా విష జ్వరాలు, మలేరియా, డయేరియాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. చెరువుల్లో, బావుల్లో బ్లీచింగ్ వేస్తున్నామని, మురుగు కాలువలు పారుదల అయ్యేలా పూడికలు తీయిస్తున్నామని ఈవో ఏకే బాబు తెలిపారు.

లీకేజీలు సరి చేస్తున్నాం: ఏఈ

ఫిరంగిపురం గ్రామంలోని విజ్ఞానపురంలో పైపులీకేజ్ అయిందని, దీనిని యుద్ధ పాతిపదికన మరమ్మత్తులు చేస్తున్నామని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగ శ్రీనివాస్ తెలిపారు. అంతేగాక గ్రామాన్ని రెండు విభాగాలుగా చేసి రెండు రోజులకో మారు ఒక్కో విభాగానికి తాగు నీటిని సరఫరా చేస్తున్నామని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారులు జే బాబూరావు, సూపర్ వైజర్ రెహ్మాన్, ఏఎన్‌ఎం లావణ్య, ఆషా వర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



ప్రభుత్వ స్థలంలో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

తాడికొండ (లాం) సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రూ.కోట్లలు విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జా అనే శీర్షిక ఆంధ్రజ్యోతిలో బుధవారం రావటంతో రెవెన్యూ అధికారులు స్పందించారు. రియల్ వ్యాపారులు, లాం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి డొంకపోరంబోకు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించారు. 75 సెంట్ల భూమి విలువ సుమారు రూ.4 కోట్ల వరకు ఉంది. ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడానికి రెవెన్యూ అధికారులు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రియల్ వ్యాపారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడానికి వీలులేదని అడ్డం తిరిగారు. తమకు భూమి ఉన్నదని రెవెన్యూ అధికారుల వద్ద చెప్పగా మీ భూమిని సర్వే చేయించుకోవాలని సూచించారు. జిల్లా సర్వేయర్‌కు అర్జీ దాఖాలుచేస్తే భూమి హద్దులు తెలియజేస్తారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



వీర్లపాలెంలో సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు

దుగ్గిరాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూడుగ్రామాల్లో సీఎం సహాయనిధి నగదు చెక్కులను కూటమి నాయకుల చేతుల మీదుగా గురువారం అందించారు. గొడవర్రుకు చెందిన నడుకుదురు ప్రసన్నకు రూ.32,255లు, వీర్లపాలెంకు చెందిన దాసరి సాంబశివరావుకు రూ. 43.727లు, పెదకొండూరుకు చెందిన కొండూరు బాలశౌరికి రూ.33వేల నగదు చెక్కులను అందించారు. కార్యక్రమాలలో కేసంనేని శ్రీఅనిత, సర్పంచ్ ఉమాదేవి స్థానిక కూటమి నాయకుల చేతుల మీదుగా అందించారు.

పెదపాలెంలో వైద్య శిబిరం



పెదపాలెంలో జరిగిన వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్

దుగ్గిరాల, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెదపాలెంలో గ్రామ పంచాయతీ, కేఎల్ యూనివర్సిటీల సంయుక్త ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. సర్పంచ్ పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ పుతుంబాక సాయికృష్ణ శిబిరాన్ని ప్రారంభించారు. బీపీ, మధుమేహం, కీళ్లనొప్పులు, కంటిసమస్యలు, వైరల్ జ్వరాలు తదితర ఆరోగ్య సమస్యలతో వచ్చిన ప్రజలకు వైద్యపరీక్షలు జరిపి అవసరమైన వారందరికీ ఉచితంగా మందులను అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ప్రజలకు వివరించారు. డాక్టర్ పి. శ్రీకాంత్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ సురేశ్, డాక్టర్లు, టెక్నీషియన్లు, పీఎస్ వెంకట్రావు పాల్గొన్నారు. మండలంలోని పెదపాలెం, చినపాలెం గ్రామాల్లో భూగర్భజలాల పెంపు ఆవశ్యకతపై కేఎల్‌యూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఇంటింటికీ తిరిగి అవగాహన కల్పించారు. ప్రొఫెసర్ సుబ్రహ్మణం, డాక్టర్ కెఆర్‌ఎస్ ప్రసాద్, వలంటీర్లు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి జనసేన ఆర్థిక సాయం



బాధిత కుటుంబసభ్యులకు చెక్కును అందజేస్తున్న జనసేన నాయకులు

మేడికొండూరు సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మేడికొండూరు మండలం డోకిపర్రు గ్రామానికి చెందిన సంకుబ్రహ్మయ్య అనే జనసేన కార్యకర్త కొన్నాళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. మృతుడు బ్రహ్మయ్యకు జనసేన పార్టీ సభ్యత్వం ఉండడంతో బీమా పథకం కింద రూ. 5 లక్షల పరిహారం మంజూరయింది. జిల్లా జనసేన అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారు రోశయ్య, నియోజకవర్గ నాయకులు బేతపూడి విజయశేఖర్ తదితరులు చెక్కును బాధిత కుటుంబసభ్యులకు గురవారం అందజేశారు.

ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు: శ్రీధర్‌బాబు

తాడేపల్లి (వడ్డేశ్వరం), సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): జీవితం విలువైనదని... ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదని మోటివేషనల్ స్పీకర్ లైఫ్, బిజినెస్ కోచ్ కె శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం కెఎల్ యూనివర్సిటీలోని జాస్మిన్ హాల్‌లో ఆత్మహత్యల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక సదస్సు నిర్వహించారు. సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీధర్‌బాబు మాట్లాడుతూ ఆత్మహత్యలు సమాజానికి పెద్ద ముప్పుగా మారుతున్నాయని సమస్యలు ఎదుర్కొనే ధైర్యం ప్రతి ఒక్కరిలో పెంపొందాలని సూచించారు. కుటుంబసభ్యులు స్నేహితులు మానసిక ఒత్తిడిలో ఉన్నవారిని అర్థం చేసుకుని ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర కో కన్వీనర్ సురేష్, వీసీ డాక్టర్ సారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ప్రసాద్, వెంకట్రామ్, రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె సుబ్బారావు పాల్గొన్నారు.

సీఆర్‌డీఏ మాజీ ఎస్‌డీసీ హుస్సేన్ సాహిబ్‌పై విచారణ

● సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు

గుంటూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు సంబంధించిన భూ సమీకరణ ఒప్పందం ఫారం 9.14ను ప్రాసెసింగ్ చేసేందుకు లంచం తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రాయపూడి మాజీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డీ.హుస్సేన్ సాహిబ్‌పై విచారణలో మరో అడుగు ముందుకు పడింది. ఈ కేసుకు సంబంధించి విచారణ అధికారి, ప్రజెంటింగ్ అధికారుల నియామకం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియాను కేసు విచారణ అధికారిగా, అదే జిల్లాకు చెందిన జిల్లా రెవెన్యూ అధికారి ఎం.లక్ష్మీనరసింహంను ప్రజెంటింగ్ అధికారిగా నియమిస్తూ గురువారం రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జీ. విజయలక్ష్మి ఆదేశాలు జారీ చేశారు. ఈ విచారణ అథారిటీ విచారణ జరిపి నివేదికను 90 రోజుల్లో అందజేయాలని అందులో సూచించింది. క్రమశిక్షణా చర్యల్లో భాగంగా హుస్సేన్ సాహిబ్‌పై వచ్చిన ఆరోపణలు, నేరారోపిత అధికారి ఇచ్చిన వివరణ సహా అన్ని వివరాలను ప్రజెంటింగ్ అధికారి, విచారణ అధికారి ముందు ఉంచాలని ఆదేశించారు.



మంగళగిరి రైల్వేస్టేషన్‌ను పరిశీలిస్తున్న రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఐటీవై పాండే

అమృత్ భారత్ స్టేషన్ల పనులు త్వరగా పూర్తిచేయాలి

● రైల్వే పీసీసీఎం ఐటీవై పాండే

గుంటూరు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో అమృత్ భారత్ స్టేషన్ల కింద మంజూరు చేసిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ ఐటీవై పాండే ఆదేశించారు. గురువారం ఆమె మంగళగిరి రైల్వేస్టేషన్‌ని డివిజనల్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పీసీసీఎం పాండే మాట్లాడుతూ కవర్ ఓవర్ ప్లాట్‌ఫాం, ప్రహరీ, వెయి టింగ్‌హాల్స్, రిటైరింగ్ రూంలు, లిఫ్టులు అమృత్ స్టేషన్లలో కల్పిస్తామన్నారు. ఫుట్ బ్రిడ్జీల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయన్నారు. స్టేషన్లకు ఇరువైపులా ప్రవేశద్వారాలు ఉంటా యన్నారు. అనంతరం పట్టాభిపురంలోని రైల్‌వికాస్ భవన్‌కు చేరుకొని డీఆర్‌ఎం సుదేష్ణ సేన్‌తో సమావేశమై చర్చించారు. ఈ సమావేశంలో సీనియర్ డీసీఎం సీహెచ్ ప్రదీప్ కుమార్, డీసీఎం-1 కే కమలాకర్ బాబు, డీసీఎం-2 వినయ్‌కాంత్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ సతీష్ పాల్గొన్నారు.

తుళ్లూరులో ఆటో డ్రైవర్ల సంబరాలు



తుళ్లూరులో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఆటో డ్రైవర్లు

తుళ్లూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం తుళ్లూరులో ఆటో డ్రైవర్లు సంబరాలు చేసుకున్నారు. స్త్రీ శక్తి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ఆటో డ్రైవర్లకు జీవనోపాధి తగ్గుతుందని గమనించిన ప్రభుత్వం సంవత్సరానికి రూ. 15 వేలు అందించే పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. ఈ పథకంతో వారికి ఊరట కలగటంతో గురువారం తుళ్లూరు లైబ్రరీ సెంటర్‌లో చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, కేక్‌లు కోసి ఆటో డ్రైవర్‌లు సంబరాలు జరుపుకున్నారు.



కఠ్మాండు వెళ్లి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రత్యేక విమానంలో గురువారం సాయంత్రం వైజాగ్‌కు చేరుకున్న మంగళగిరి, పెనుమాక, ఉండవల్లి వాసులు - మంగళగిరి, ఆంధ్రజ్యోతి

మంత్రి లోకేశ్ కృషి అభినందనీయమం

● ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్

గుంటూరు, సెప్టెంబరు 11(ఆంధ్రజ్యోతి): నేపాల్‌లో ఉంటున్న తెలుగు ప్రజలు స్వస్థలాలకు చేరడానికి లోకేశ్ కృషి అభినందనీయమని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్ అన్నారు. అనంతపురం పర్యటనను రద్దు చేసుకుని రాష్ట్ర సచివాలయానికి చేరుకుని, రియల్ టైం గవర్నన్స్ సెంటర్‌ను వార్ రూమ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌గా మార్చి తద్వారా వారితో వీడియో కాల్స్‌లో మాట్లాడి మంత్రి లోకేశ్ వారికి ధైర్యం చెప్పారన్నారు. నేపాల్‌లో చిక్కుకున్న తెలుగు ప్రజలు ఎక్కడెక్కడ ఉన్నారో లోకేషన్ కోఆర్డినేటర్‌లతో మ్యాప్ సిద్ధం చేయించి తద్వారా వారిని గుర్తించి సురక్షితంగా తీసుకురాగలిగారన్నారు. నేపాల్ అల్లర్లలో చిక్కుకున్న 215 మంది తెలుగు ప్రజలను తిరిగి తీసుకురావడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించారన్నారు.

సీఆర్‌డీఏకు ప్రతిష్టాత్మక అవార్డు



కాన్ఫరెన్సులో పాల్గొన్న సంస్థ ప్రతినిధులు

హైదరాబాద్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీకు జీఐఎస్-జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టం, ఆర్ఎస్ఏ-రిమోట్ సెన్సింగ్ అసిస్టెంట్ టెక్నాలజీల వినియోగంలో విశేష ప్రతిభ కనబరిచినందుకు ప్రతిష్టాత్మకమైన బెస్ట్ యూజర్ ఆర్గనైజేషన్ అవార్డు లభించింది. హైదరాబాద్‌లో సెప్టెంబరు 10న పార్క్ హోటల్‌లో జరిగిన ఇస్రీ ఇండియా సంస్థ వార్షిక యూజర్ కాన్ఫరెన్సులో ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అజేంద్ర కుమార్ ఈ అవార్డును ఏపీసీఆర్‌డీఏ ప్లానింగ్ విభాగ డైరెక్టర్ బీ సురేష్ కుమార్, జీఐఎస్, ఆర్ఎస్ఏ విభాగ సిబ్బందికి అందజేశారు. ఏపీసీఆర్‌డీఏ పట్టణ ప్రణాళిక, అమరావతి నగర నిర్మాణం, అభివృద్ధిలో జియోస్పేషియల్ టెక్నాలజీని సృజనాత్మకతతో సమర్థవంతంగా వినియోగిస్తున్నందున ఈ అవార్డు అందజేశారు. ఇది డేటా ఆధారిత సేవలు, పట్టణాభివృద్ధికి అత్యాధునిక జీఐఎస్, ఆర్ఎస్ఏ టెక్నాలజీని వినియోగించడంలో సీఆర్‌డీఏ నిబద్ధతను ప్రతిబింబిస్తోంది.

శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పాలకమండలి నియామకం

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పొన్నూరు పట్టణంలో ప్రసిద్ధి చెందిన సహస్రలింగేశ్వర స్వామి, వీరాంజనేయస్వామి ఆలయ పాలకమండలిని నియమిస్తూ ప్రభుత్వం, దేవదాయ శాఖ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. ఆలయ పాలక మండలి సభ్యులుగా టి.శ్రీలక్ష్మి, తాటికొండ అశోక్ కుమార్, జీఎంఎస్ గుప్తా, కత్తుల వెంకట రవికిరణ్, చిలకా బత్తుని రాంబాబు, కాగిత మాధవి, మేడికొండ సామ్రాజ్యం, ఏలూరి చెన్నయ్య, ఆదెళ్ల వాసంతి, కలపాల విజయలక్ష్మి, పూజారి ఏవీఆర్ కృష్ణ ప్రసాద్‌ను ఎక్స్ అఫీషియో సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తెనాలి వార్తలు

◆ తెనాలి ◆ పొన్నూరు

రేపు జాతీయ లోక్ అదాలత్

తెనాలి క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెనాలి కోర్టు ప్రాంగణంలో ఈ నెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి డి.శ్రీనివాసులు గురువారం తెలిపారు. కొందరు క్షణికోద్రేకాలు, మానసిక ఒత్తిళ్లతో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ దీర్ఘకాలం తిరుగుతూ ఉన్నారన్నారు. దీని వలన కక్షిదారులు కాలంతో పాటు ధనాన్ని నష్టపోవాల్సి వస్తుందని, సర్దుబాటు తత్వంతో కక్షిదారులు తమ కేసులను కోర్టుకు ఎలాంటి నగదు చెల్లించకుండానే ఉచితంగా ఇక్కడ పరిష్కరించుకోవచ్చన్నారు. ప్రధానంగా లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, బ్యాంకు కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు, మనోవర్తి కేసులు ఇందులో పరిష్కరించుకోవచ్చునని కేసులు పరిష్కరించుకోదలచిన వారికి కోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయ సిబ్బంది తోడ్పాటు అందిస్తారని న్యాయమూర్తి శ్రీనివాసులు తెలిపారు.

కళాకారుల సంస్మరణ సభ

తెనాలి అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గాంధీనగర్‌లోని ఇస్కఫ్ కార్యాలయంలో గురువారం కళాకారుల సంస్మరణ సభ నిర్వహించారు. వెంపటి రాధాకృష్ణ, పరుచూరి హనుమంతరావు, కర్నాటి లక్ష్మీనరసయ్య, రామలింగయ్య, గుమ్మడి కుటుంబరావు, సుబ్బారావు, కోగంటి గోపాలకృష్ణయ్యలకు నివాళులర్పించారు. కళారంగానికి వారు అందించిన సేవలను పలువురు వక్తలు గుర్తుచేశారు. బాలస్వామి, బొల్లిముంత కృష్ణ, బెల్లంకొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డాక్టర్ జీవనలత

రేపు రెయిన్ బో ట్రస్ట్ నృత్య పోటీలు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రెయిన్ బో ట్రస్ట్, శ్రీలక్ష్మీ నారాయణ నృత్య కళానికేతన్ ఆధ్వర్యంలో నృత్య పోటీలు నిర్వహిస్తామని డాక్టర్ జీవనలత తెలిపారు. పోటీల కరపత్రాలను గురువారం ప్రకాశం రోడ్డులోని కార్యాలయంలో ఆవిష్కరించారు. కొత్తపేటలోని రాధాకృష్ణ కల్యాణ మండపంలో ఫోక్ డాన్స్, వెస్ట్రన్ డాన్స్ 1వ తరగతి నుంచి ఇంటర్ విద్యార్థులకు, క్లాసికల్ సోలో డాన్స్ 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు జరుగుతాయని ఆసక్తి కలిగిన డాన్స్ నేర్చుకున్న బాలికలు పోటీల్లో పాల్గొనాలని కోరారు. అనురాధ, భవానీ పాల్గొన్నారు.

చేబ్రోలులో వైభవంగా నిషాన్ గంధ మహోత్సవాలు

చేబ్రోలు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలులో హజరత్ షేక్ దావుద్ షా వలిల్లాహ (దర్గా) వారి ఆధ్వర్యంలో నిషాన్ గంధ మహోత్సవాలు వైభవంగా జరిగాయి. తిరుపతి జిల్లా తడ మండలం వేనాడు దర్గా నుంచి వచ్చిన ముక్తియార్ బాబా సమక్షంలో సాయంత్రం ప్రారంభ సూచికగా జెండా ఆవిష్కరణతో ఉత్సవాలు ప్రారంభించి, పాతియా గంధ ఊరేగింపు మేళతాళాల మధ్య గ్రామంలో ఊరేగించారు. అనంతరం గంధ ప్రసాదం భక్తులకు అందజేశారు. ఉత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు కార్యనిర్వాహకులు మెకానిక్ భాష తెలిపారు.

సచివాలయ సిబ్బంది నిబంధనలు పాటించాలి: ఎంపీడీవో

కొల్లిపర, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. గురువారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెం, కొల్లిపర, అన్నవరం సచివాలయాలను ఆమె తనిఖీ చేశారు. సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ సచివాలయాల్లో పని చేస్తున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. సచివాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలనను తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఆలకనంద, శంకరయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌పాత్‌లపై దుకాణాలు

● ఇబ్బందులు పడుతున్న పాదచారులు
● పట్టించుకోని అధికారులు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు మార్గాల్లో ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్‌లు నడిచే వారి కోసం కాదు.. వ్యాపారాలు చేసే వారికే అన్న చందంగా మారాయి. రహదారులపై నడిచి వెళ్లే వారు ప్రమాదాల బారిన పడకుండా పలు చోట్ల ఫుట్‌పాత్‌లు ఏర్పాటు చేశారు. వైకుంఠపురం నుంచి పెదరావూరు వరకు ఒక వైపు ఫుట్‌పాత్‌పై 20కు పైగా దుకాణాలు నిర్వహిస్తున్నారు. మార్కెట్ వంతెన నుంచి బస్టాండ్ వంతెన వరకు అన్ని ప్రధాన వంతెనలు ఫుట్‌పాత్‌లపై వ్యాపారాలు చేసే వారితో నిండిపోతున్నాయి. దీంతో రహదారిపైనే పాదచారులు నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాహనాలు కూడా రోడ్డు వెంబడి నిలిపి దుకాణాల్లో పండ్లు, కూరగాయలు,



వైకుంఠపురం వద్ద ఫుట్‌పాత్‌పై ఉన్న దుకాణాలు

అల్పాహారం తీసుకోవడంతో ఈ మార్గంలో రాకపోకలకు ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. రహదారిపై పడ్డ వర్షపు నీరు ఫుట్‌పాత్ కింద ఏర్పాటు చేసిన గొట్టాల ద్వారా కాల్వలోకి వెళ్లాలి. కొన్ని చోట్ల ఇసుక, వ్యర్థాలు ఫుట్‌పాత వద్ద గొట్టాలకు అడ్డుపడి వర్షపు నీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. దుకాణం చెంతే ఇది కనబడుతున్న వాటిని తొలగించే ప్రయత్నం ఏ ఒక్కరూ చేయడం లేదు. పట్టణంలో అధిక శాతం ప్రజలు ఉదయం, సాయంత్రం నడక కోసం ఫుట్‌పాత్‌లను వినియోగిస్తున్నారు. ఫుట్‌పాత్‌లపై దుకాణాల వలన వాకింగ్ చేసేందుకు వీలు లేకపోవడంతో రహదారినే వినియోగిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి

● హౌసింగ్ ఈఈ భాస్కరరావు

కొల్లిపర, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): కాలనీల్లోని గృహ నిర్మాణాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని హౌసింగ్ ఈఈ భాస్కరరావు అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో ఆయన సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ మండలంలో 491మంది లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాల్సి ఉందన్నారు. ఇప్పటికే వివిధ దశల్లో ఉన్నాయన్నారు. వాటిని పూర్తి చేయించటానికి మండలస్థాయి అధికారులు తమ వంతు కృషి చేయాలన్నారు. గృహ నిర్మాణాలపై ప్రతి ఒక్క లబ్ధిదారునికి అవగాహన కలిగించాలన్నారు. ప్రభుత్వం కాలనీల్లో అనేక మౌలికవసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగించు కోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీవో విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న హౌసింగ్ ఈఈ భాస్కరరావు, ఎంపీడీవో విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ జియావుల్ హక్

ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు వివరాల నమోదు చేయాలి

● తహసీల్దార్ జియావుల్ హక్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): త్వరలో నిర్వహించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ద్వారా ప్రతి బీఎల్‌వో ఇంటింటికి వెళ్లి ఓటర్ల వివరాలను నమోదు చేయనున్నటట్లు తహసీల్దార్ జియావుల్ హక్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రకారం ఓటర్లందరూ ఉన్నారా లేక శాశ్వతంగా వలస వెళ్లారా అనే విషయాలను ఈ రివిజన్ ద్వారా నమోదు చేయనున్నట్లు చెప్పారు. అలాగే 18 ఏళ్లు నిండిన వారికి ఓటు హక్కు ఇవ్వడం జరుగుతుందన్నారు. మరణించిన వారి ఓట్లను శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగించనున్నట్లు చెప్పారు. ఓటర్ల జాబితాలో తప్పులు ఉన్నట్లయితే వాటిని కూడా సరిచేసుకునే వెసులుబాటు ఉందన్నారు. చిరునామా మార్పులు ఓటు ఒకచోట నుంచి మరొక చోటకు బదిలీ చేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి రాజకీయ పార్టీ ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో ఒక బీఎల్వోను నియమించుకొని వారి వివరాలను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. బీఎల్వో పాటు బీఎల్‌ఏ కూడా ఇంటింటి సర్వేలో పాల్గొన్నట్లయితే ఓటర్ల జాబితా నూరుశాతం పారదర్శకంగా తయారుచేసే అవకాశం కలుగుతుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ కార్యాలయ సూపరిండెంట్ ఆలేటి మాధవి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు గుర్తింపుపొందిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

● సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ

పెదకాకాని, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పేదలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి నన్నపనేని శివాజీ డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని పెదకాకాని సుందరయ్య కాలనీలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా నన్నపనేని శివాజీ మాట్లాడుతూ సుందరయ్య కాలనీ, స్వర్ణపురి కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, వడ్డెర కాలనీ, ఎస్టీ కాలనీలలో ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇండ్ల స్థలం లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, మౌలిక వసతులు రోడ్లు, డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి బి.బాబురావు, బురదగుంట సాంబయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, కే.రాఘవయ్య, ఏ నాగేశ్వరావు, జెట్టి రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల పక్కన చెత్త లేకుండా చూసుకోవాలి

● డీఎల్‌పీవో స్వరూపరాణి

కొల్లిపర, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): రోడ్లపక్కన చెత్తలేకుండా చూసుకోవాలని డీఎల్‌పీవో విడవలూరి స్వరూపరాణి అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపరలో పారిశుధ్య పనులను ఎంపీడీవో విజయలక్ష్మితో కలిసి ఆమె తనిఖీ చేశారు. పంచాయతీ సిబ్బందికి పారిశుధ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా స్వరూపరాణి మాట్లాడుతూ గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని కాల్వల్లో మురుగునీరు తొలగింపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తడి చెత్తను, పొడి చెత్తను తప్పనిసరిగా వేరు చేయాలన్నారు. పంచాయతీ అధికారులు స్వచ్ఛ సంపద ప్రాధాన్యంపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. తనిఖీలో డిప్యూటీ ఎంపీడీవో భార్గవ్, పంచాయతీ కార్యదర్శి ఆలకనంద తదితరులు ఉన్నారు.



కొల్లిపరలో పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో స్వరూపరాణి

విద్యా రంగ సమస్యలపై నిరసన వారం

● ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బసవలింగారావు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు డిమాండ్ చేశారు. తెనాలి యూనియన్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ, వారం రోజుల పాటు నిరసన తెలియజేస్తామన్నారు. కార్యాచరణ కార్యక్రమాన్ని ప్రకటించారు. పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, సీపీఎస్ రద్దు చేయాలని, పీఆర్‌సీ కమిషన్ వేయాలని, ఉపాధ్యాయులను బోధనకు పరిమితం చేయాలని కోరారు. మండల కేంద్రాల్లో నిరసన, 13, 14 తేదీల్లో వినతి పత్రాలు అందజేయడం, 15న తాలూకా కేంద్రాలలో నిరసన, 16న జిల్లా కేంద్రాలలో నిరసన తెలియజేస్తామన్నారు. 17న ముఖ్యమంత్రి, రాష్ట్ర కార్యదర్శులకు కూడా వినతి పత్రాలు పంపుతామని చెప్పారు. సంఘ నాయకులు జనార్దనరావు, ఖాలీద్, చాంద్‌బాషా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



కార్యాచరణ ప్రకటిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

అధిక ధరలకు యూరియా అమ్మితే కఠిన చర్యలు

● మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని

చేబ్రోలు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): ప్రైవేటు వ్యాపారులు అధిక ధరలకు యూరియా, డీఏపీ అమ్ముతుంటే కఠిన చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి ప్రియదర్శిని అన్నారు. గురువారం మండలంలోని నారాకోడూరు గ్రామంలోని గ్రోమోర్ రైతు సేవా కేంద్రంలో ఎరువులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొంత మంది ప్రైవేటు వ్యాపారులు ఎరువులు ఇవ్వాలంటే పురుగుమందులు కొనుగోలు చేయాలని ఒత్తిడి చేస్తున్నట్లు ఏవో ప్రియదర్శికి వివరించారు. గ్రోమోర్ కేంద్రంలో ఎరువుల నిల్వలకు ఈ-పోస్ యంత్రంలోని నిల్వలను పరిశీలించారు.



గ్రోమోర్ కేంద్రంలో ఎరువుల నిల్వలను పరిశీలిస్తున్న ఏవో ప్రియదర్శిని

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: పీహెచ్‌సీ వైద్యులు

చేబ్రోలు, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ప్రాథమిక వైద్యశాల వైద్యులు డాక్టర్ ఊర్మిళ, డా.శైలజ అన్నారు. గురువారం చీలిపాలెం ఎంపీపీ పాఠశాల వద్ద బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై స్థానికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలోనే వివాహాల వల్ల శరీరంలో అనేక రుగ్మతలు ఏర్పడతాయన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

అంగలకుదురు వద్ద కుంగిన రహదారి

● కుదుపులకు గురై తీవ్రంగా గాయపడుతున్న వాహనదారులు
● గత నెలలో మహిళ మృతి.. పట్టించుకోని అధికారులు



అంగలకుదురు పశువైద్య శాల సమీపంలో కల్వర్టు వద్ద కుంగి ప్రమాదకరంగా ఉన్న రహదారి

తెనాలి క్రైం, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నుంచి నారాకోడురు మీదుగా తెనాలికి వచ్చే రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ఈ మార్గంలో అంగలకుదురు పశు వైద్యశాల సమీపంలోని కల్వర్టు వద్ద రోడ్డు గత మూడు నెలల నుంచి క్రమ క్రమంగా కుంగిపోతోంది. ఇప్పటికే రెండు అడుగుల మేర రోడ్డు కుంగింది. 70-80 కి.మీ వేగంతో వస్తున్న వాహనదారులు కుంగిన రోడ్డు మార్గాన్ని గుర్తించలేకపోతున్నారు. ఈ క్రమంలో వాహనాల్లో ఉన్న వారి తలలు పైకప్పులకు తగిలి తీవ్ర గాయాల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెనుక కూర్చున్న వ్యక్తులు కిందపడి గాయపడుతున్నారు. ఇలాంటి సంఘటనలు రోజూ ఇక్కడ సాధారణంగా మారాయి. రెండు వారాల క్రితం అంగలకుదురుకు చెందిన ఓ మహిళ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తూ ఇక్కడ అదుపు తప్పి కిందపడి మృతి చెందింది. ఇక్కడ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అంగవైకల్యం పొందుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ రోడ్డు మరమ్మతులు చేయించి ప్రయాణం సురక్షితంగా సాగేలా చర్యలు చేపట్టిందన్న ఆనందం వాహనదారుల్లో ఉంది. మరో పక్క కుంగిన గుంతను పూడ్చకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలో ప్రమాదానికి గురైన వారిని గుర్తించి సాధ్యమైనంత త్వరగా ప్రాథమిక చికిత్స చేసి వారిని ఆసుపత్రులకు పంపడం ఇక్కడి వారికి పరిపాటిగా మారింది. ప్రధాన రహదారి కుంగి ప్రాణాలు తీస్తుందన్న సంగతి ఆర్ అండ్ బీ అధికారులు గుర్తించారని, అయితే మౌనం వహించి చోద్యం చూస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇక్కడ ప్రమాద హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయలేదని వారు చెబుతున్నారు. ఈ చోట వెంటనే ప్రమాద హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు కుంగిన రోడ్డును సమం చేసి ప్రమాదాలను నివారించాలని స్థానికులు, వాహనదారులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పినపాడు రైల్వే లైన్ ట్రాక్ వద్ద మరమ్మతులు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): పినపాడు రైల్వే ట్రాక్ మరమ్మతుల కారణంగా రెండు రోజుల పాటు రహదారిపై రాకపోకలు నిలిపి వేశారు. తెనాలి-చుండూరు మార్గంలో ఒక ట్రాక్ మరమ్మతులు జరపడం వలన బుధ, గురు వారాలు ఈ రహదారిపై రాకపోకలను నిలిపివేశారు. దీంతో పినపాడు ఆపై గ్రామాలకు వెళ్లాల్సిన ప్రయాణికులు, వాహనాల మార్గం మళ్లించారు. శుక్రవారం నుంచి రాకపోకలు పునరుద్ధరిస్తామని రైల్వే అధికారులు చెప్పారు.



ట్రాక్ మరమ్మతులు చేస్తున్నపొక్లెయిన్

క్రైస్తవ సమాజంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న మంత్రి లోకేశ్

● జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్

పొన్నూరు టౌన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): మంత్రి నారా లోకేశ్ రాష్ట్రంలోని అన్ని వర్గాలతో పాటు క్రైస్తవ సమాజంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని జీసస్ బిలీవర్స్ అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ ప్రొఫెసర్ జోసెఫ్ మోసిగంటి గురువారం తెలిపారు. వైసీపీ క్రైస్తవులను మభ్యపెట్టడం తప్పవారికి చేసింది ఏమీ లేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో జగన్ ప్రార్థన చేసుకుంటున్నాడు. వైసీపీకి ఓటేయండి అని తిరిగిన విమలా రెడ్డి ఏమైపోయారని ప్రశ్నించారు. క్రైస్తవుల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నారా అని ప్రశ్నించారు. మంత్రి లోకేశ్ ప్రత్యేకంగా ఆయన బృందంలో ఒక క్రైస్తవ నాయకుడు కొడాలి విజయ్‌ని నియమించుకొని క్రైస్తవ సమాజ సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్నారన్నారు త్వరలోనే క్రిస్టియన్ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమిస్తారని క్రైస్తవులందరూ ఐక్యంగా ఉండి క్రైస్తవ సమాజానికి సేవ చేసే నాయకులను కూడా తయారు చేయాలని సూచించారు. జగన్ రెడ్డి ఎవరికి పడితే వారికి పదవి ఇచ్చి నిజమైన క్రైస్తవులను అన్యాయం చేశారని ఆరోపించారు. కానీ కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పదవులు కట్టబెడతారని కొంచెం ఆలస్యమైనా న్యాయం జరుగుతుందని జోసెఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నరేంద్ర స్వామి

15న శ్రీవైష్ణవ కృష్ణాష్టమి వేడుకలు

తెనాలి అర్బన్, సెప్టెంబరు 11 (ఆంధ్రజ్యోతి): శ్రీవైష్ణవ కృష్ణాష్టమి వేడుకలు ఈ నెల 15న జరుగుతాయని నరేంద్ర రామానుజ దాసస్వామి తెలిపారు. నాజరుపేటలోని శరణగతి ఘోష్టి ఆధ్వర్యంలో గురువారం వేడుకల కరపత్రాలు ఆవిష్కరించారు. లోక కల్యాణాన్ని పురస్కరించుకుని భగవన్నామ సంకీర్తన, తిరుమంజనం, ఉట్టి ఉత్సవం, జన్మాష్టమి పూజ, 64 ప్రసాదాల నివేదన, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తరించాలని కోరారు. ముద్దాభక్తుని రమణయ్య, సీతారామాంజనేయులు, శ్యామసుందరరావు, పున్నారావు, కిషోర్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.